సూర్య 18వ వసంతంలోకి...
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com

# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

గురువారం | 21 ఆగస్టు 2025 | హైదరాబాద్

సంపుటి 18 | సంచిక 301
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...

☞ APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం శ్రావణ మాసం త్రయోదశి మ.12.54 వరకు, పుష్యమి రా.1.19 వరకు వర్జ్యం ఉ.9.30 నుంచి 11.12 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు దుర్ముహూర్తం ఉ.9.58 నుంచి 10.39 వరకు తిరిగి మ.3.04 నుంచి 3.55 వరకు

## ఇండియాకి అగ్రరాజ్యం
# తీవ్ర అన్యాయం

● ప్రస్తుతం సవాళ్లతో కూడిన పరిస్థితి ఎదుర్కొంటున్న భారత్ ● భవిష్యత్తులోను భారత్-రష్యా మధ్య ఇంధన సహకారం ● అగ్రరాజ్యం అడుగడుగునా అడ్డుకట్టలేసేందుకు ప్రయత్నం ● రష్యా దౌత్యవేత్త రోమన్ బబుష్కిన్ ఆగ్రహం


6 లో

తమ దేశం నుంచి చమురు కొనుగోలు అంశంలో భారత్ పై అమెరికా వైఖరి అన్యాయంగా ఉందని రష్యా ఆరోపించింది. ఈమేరకు ఆ దేశ దౌత్యవేత్త రోమన్ బబుష్కిన్ పేర్కొన్నారు.

## భారత్‌పై అమెరికా
# ద్వంద్వ వైఖరి

● నిజమైన శత్రువును కాకుండా ఎప్పుడూ భారత్‌నే టార్గెట్ చేస్తోంది ● దాదాపు 35 ఏళ్ల క్రితం నుంచి ఇదే పరిస్థితి ● 1989లోనే ఇండియాపై యూఎస్ 'సూపర్ 301' చర్యలు ● అన్ని రంగాలలో భారత్ అభివృద్ధికి అడ్డు పుల్లలు ● 'రష్యా, చైనాల నుంచి భారత్‌ను దూరం చేయడానికి ఎడతెగని ప్రయత్నాలు


6 లో

అగ్రరాజ్యం అమెరికా భారత్ పట్ల ద్వంద్వ వైఖరి ప్రదర్శిస్తోంది. మనం పోటీపడుతున్న ప్రతి రంగంలోనూ అది అడ్డంకులు సృష్టిస్తోంది అని భారత వాణిజ్య శాఖామంత్రి పేర్కొన్నారు. 1989లో ఇండియాపై యూఎస్ 'సూపర్ 301' చర్యలు చేపట్టింది. దీనిని విమర్శిస్తూ రాజీవ్ గాంధీ సర్కార్లోని వాణిజ్య మంత్రి దినేశ్ సింగ్ చేసిన ఆరోపణలే అవి.

## లాభాల్లో స్టాక్
# మార్కెట్‌లు


5 లో

● రాణించిన ఐటీ స్టాక్స్
● మళ్లీ 25 వేల ఎగువకు నిఫ్టీ

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలతో ఉదయం నష్టాల్లో ట్రేడయిన సూచీలు.. ఐటీ స్టాక్స్ మద్దతుతో లాభాల్లో స్థిరపడ్డాయి.

## ఢిల్లీ సీఎంపై
# దాడి..!



● ప్రజా దర్బార్‌లో చెంపపై కొట్టిన దుండగుడు
● నిందితుడిని అదుపులోకి తీసుకున్న భద్రతా సిబ్బంది
● సీఎంకే రక్షణ లేకపోతే ఎలా అని కాంగ్రెస్ ప్రశ్న
● రాజధానిలో మహిళల భద్రతపై తీవ్ర ఆందోళన

వివరాలు-6లో

## ఉప రాష్ట్రపతి పదవికి
# ఎన్డీయే అభ్యర్థి


వివరాలు-6లో

# దేశ యువత స్ఫూర్తి రాజీవ్ గాంధీ


2 లో

స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీని దేశ యువత స్ఫూర్తిగా తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా సెక్రటేరియట్ వద్ద రాజీవ్ గాంధీ విగ్రహానికి పుష్పాంజలి ఘటించిన సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, తదితర ముఖ్య నేతలు నివాళులు అర్పించారు.

● స్థానిక సంస్థల్లో మహిళా రిజర్వేషన్లు కల్పించిన దార్శనికుడు రాజీవ్ ● కంప్యూటర్‌ను దేశానికి పరిచయం చేసిన గొప్ప నేత ● ఆయన స్ఫూర్తితో హైదరాబాద్ లో హైటెక్ సిటీకి పునాది ● రాజీవ్ స్ఫూర్తితో తెలంగాణను ఆర్థికంగా, సామాజికంగా ముందుకు తీసుకెళతాం ● మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

# కొత్త దిశకు నాంది

● తెలంగాణ మహిళా పోలీసుల తొలి సదస్సు ● మహిళా పోలీస్ శక్తికి అండగా తెలంగాణ ప్రభుత్వం ● వారి అవసరాలను గుర్తించి ప్రత్యేక వెసులుబాటు కల్పిస్తాం ● మహిళా పోలీస్ సదస్సులో మంత్రి సీతక్క


2 లో

రాజేంద్రనగర్లోని రాజ్ బహదూర్ వెంకట్రామిరెడ్డి తెలంగాణ పోలీస్ అకాడమీ ప్రాంగణంలో తెలంగాణ మహిళా పోలీస్ రాష్ట్రస్థాయి తొలి సదస్సు ఘనంగా ప్రారంభమైంది. మూడు రోజులపాటు జరిగే ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన పంచాయతీరాజ్ గ్రామీణాభివృాఎద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క మహిళా పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

# టోక్యో, న్యూయార్క్‌లతో పోటీ

● హైదరాబాద్‌కు బెంగుళూరు, చెన్నై లాంటి నగరాలు పోటీ కాదు ● అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపుకు నాటి కులీకుతుబ్‌షాహీ నుంచి ఎంతోమంది కృషి ● వారి కృషి వల్లే ప్రపంచ చిత్రపటంలో ఒక గొప్ప నగరంగా హైదరాబాద్‌కు కీర్తి ప్రతిష్టలు ● రాజీవ్ గాంధీ చేసిన కృషి వల్లే దేశంలో ఐటీ రంగం అభివృద్ధి ● తెలంగాణలోనూ హైటెక్ సిటీ అభివృద్ధికి పునాది వేసింది కాంగ్రెస్ ప్రభుత్వమే ● ప్రపంచంలో ప్రసిద్ధిగాంచిన కంపెనీలు ఇక్కడికి వచ్చాయంటే ఆనాటి ముఖ్యమంత్రుల దూరదృష్టినే కారణం ● గచ్చిబౌలిలో డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులకు సీఎం శంకుస్థాపన చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

రాజీవ్ గాంధీ వల్లే ఐటీ రంగంలో చాలా మంది రాణిస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. హైదరాబాద్ అభివృాఎద్ధిలో ఉమ్మడి రాష్ట్రంలో సీఎంలుగా వ్యవహరించిన చంద్రబాబు నాయుడు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాత్ర ఉందని వెల్లడించారు. 1994 నుంచి 2014 వరకు హైదరాబాద్ను అప్పటి సీఎంలు అభివృాఎద్ధి చేసినట్లు పేర్కొన్నారు.



3 లో

## రాజీవ్ గాంధీ
# గొప్ప నేత


2 లో

● ఆయన వల్లే నేను మంత్రి స్థాయికి ఎదిగా ● రాజీవ్ గాంధీ ఇచ్చిన రిజర్వేషన్ వల్లనే నేను లీడర్‌గా నిలిచా ● వరంగల్ రాజీవ్ జయంతి వేడుకల్లో రాష్ట్ర మంత్రి కొండా సురేఖ

## అంతా ఇంతే!




వచ్చే రైతు భరోసాకు నిధుల కొరత ఉండదేమో సార్

## ఆన్‌లైన్ గేమింగ్‌కు
# అడ్డుకట్ట


6 లో

● ఇక ఈ చట్టం పరిధిలోకి సెలబ్రిటీలు ● ఫ్లే, విన్ అంటూ చేసే ప్రచారాలు, డబ్బులకు ఆశపడి మోసపోతున్న యువకులు ● కీలక చర్యలు తీసుకునే దిశగా కేంద్రం అడుగులు

## అధికారం ఎవరి
# సొత్తు కాదు

● మనది ప్రజాస్వామ్య దేశం ● రాజ్యాధికారంలో వాటా ఇవ్వాల్సిందే ● 25న కృష్ణయ్య సత్యాగ్రహ దీక్ష ● 42 శాతం బీసీ రిజర్వేషన్లతోనే ఎన్నికలకు వెళ్లాలి ● లేకపోతే యుద్ధమే

వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలకు ఎట్టి పరిస్థితులలో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తూ ఎన్నికలకు వెళ్లాలని ముఖ్యమంత్రికి రాజ్యసభ సభ్యులు ఆర్. కృాఎష్ణయ్య డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వంతో ఘర్షణ వైఖరితో కాకుండా సామరస్య పూర్వకంగా చర్చలు జరపాలి. అసలు దీనికి పద్ధతి ఏమిటి రాష్ట్రపభ్రుత్వం మొదట తనకున్న పూర్తి అధికారం వినియోగించి చివరగా కేంద్ర ప్రభుత్వం సహకారం తీసుకోవాలి.


2 లో

## ఆరోపణల ఆధారంగానే పదవులు
# ఊడుతాయా?

● పీఎం, సీఎం తొలగింపు బిల్లులపై ఎంపీల నిరసన ● ఆరోపణలు, అరెస్టుల ఆధారంగానే పదవీ గండం ● కొత్త బిల్లులు పూర్తిగా విధ్వంసకరమైనవని ఆగ్రహం ● సంయుక్త పార్లమెంటరీ కమిటీకి బిల్లులు


6 లో



ప్రపంచాన్ని మార్చడం ముఖ్యం కాదు. ముందు నువ్వు మారడం ముఖ్యం.
ఆరుద్ర



ఒక మనిషి గొప్పతనం అతని మెదడులో కాదు, హృదయంలో ఉంటుంది.
ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ



నిన్న నుంచి నేర్చుకో, నేటి కోసం జీవించు, రేపటి గురించి ఆశించు.
ఆశావాది ప్రకాశరావు

# దేశ యువత స్ఫూర్తి రాజీవ్

- స్థానిక సంస్థల్లో మహిళా రిజర్వేషన్లు కల్పించిన దార్శనికుడు రాజీవ్
- కంప్యూటర్‌ను దేశానికి పరిచయం చేసిన గొప్ప నేత
- ఆయన స్ఫూర్తితో హైదరాబాద్‌లో హైటెక్ సిటీకి పునాది
- రాజీవ్ స్ఫూర్తితో తెలంగాణను ఆర్థికంగా, సామాజికంగా ముందుకు తీసుకెళతాం
- మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీని దేశ యువత స్ఫూర్తిగా తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.
మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా సెక్రటేరియట్ వద్ద రాజీవ్ గాంధీ విగ్రహానికి పుష్పాంజలి ఘటించిన సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీలు వీహెచ్, అంజన్ కుమార్ యాదవ్, మండలి ఛీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ ఛైర్మన్లు, కాంగ్రెస్ శ్రేణులు తదితర ముఖ్య నేతలు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. దేశ యువతకు స్ఫూర్తి రాజీవ్ గాంధీ దేశ సమగ్రతను కాపాడేందుకు ఆయన ప్రాణాలర్పించారు.
పారదర్శక పరిపాలన అందించడానికి సాంకేతికతను జోడించాలని ఆనాడు రాజీవ్ గాంధీ ఆలోచన చేశారు. 18 ఏండ్లు నిండిన వారికి ఓటు హక్కును కల్పించి దేశ భవిష్యత్ ను నిర్ణయించే అవకాశం కల్పించారు. స్థానిక సంస్థల్లో మహిళా రిజర్వేషన్లు కల్పించిన దార్శనికుడు రాజీవ్ గాంధీ. కంప్యూటర్‌ను దేశానికి పరిచయం చేసిన మహనీయుడు రాజీవ్ గాంధీ. టెలికాం రంగంతో దేశంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారు.
రాజీవ్ స్ఫూర్తితో ఆనాడు హైదరాబాద్ లో హైటెక్ సిటీకి పునాది పడింది. రాజీవ్ స్ఫూర్తితో తెలంగాణను ఆర్థికంగా,సామాజికంగా ముందుకు తీసుకెళతాం. సంక్షేమం, అభివృద్ధితో పాటు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ లాంటి సామాజిక సమస్యలకు పరిష్కారం చూపాం రాజీవ్ గాంధీని దేశ యువత స్ఫూర్తిగా తీసుకోవాలి. రాహుల్ గాంధీని ప్రధానిగా చేసుకుని 21 ఏళ్లు నిండిన వారు శాసన సభకు పోటీ చేసేలా చట్టాన్ని సవరించేందుకు కృషి చేస్తాం. ఆ కలలన్నీ సాకారం కావాలంటే దేశానికి రాహుల్ గాంధీ ప్రధాని కావాలి. రాజీవ్ స్ఫూర్తితో రాహుల్ గాంధీని ప్రధానిగా చేసే వరకు విశ్రమించబోమని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికినది

## రాజీవ్ గాంధీయే



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : దేశంలో 21 శతాబ్దంలోనే శాంతిక సాంకేతిక విప్లవాన్ని తీసుకొచ్చి ప్రపంచ దేశాలతో పోటీ పడేలా చేసిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ అని మంత్రి పొన్నం ప్రభాకర్ కొనియాడారు స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా సోమాజిగూడ సర్కిల్ లో రాజీవ్ గాంధీ విగ్రహానికి నివాళులు అర్పించిన పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్,మంత్రి పొన్నం ప్రభాకర్.రాజీవ్ గాంధీ సద్భావన్ రన్ విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్,మంత్రి పొన్నం ప్రభాకర్,విహెచ్కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నేత విహెచ్,ఎమ్మెల్యే దానం నాగేందర్ ,ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్లు మెట్టు సాయికుమార్, కాల్వ సుజాత , మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ళ శారద,,కార్పొరేటర్లు సంగీతా యాదవ్,విజయ లక్ష్మి,ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు దేశంలో 21 వ శతాబ్దంలో కంప్యూటర్ టెక్నాలజీ వాడుతున్నాం అంటే దానికి స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ గారి దర్శనికతకు నిదర్శనం..ఈరోజు ఆయన జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తున్నా.. రాజీవ్ గాంధీకి ఆత్మ హనుమంతరావు.వారి కుటుంబానికి అత్యంత సన్నిహితుడు, రాజీవ్ గాంధీ బతికి ఉంటే హనుమంతన్న ఉన్నత పదవుల్లో ఉండేవారు.రాజీవ్ గాంధీ జయంతి, వర్ధంతి కార్యక్రమాలు ప్రతి సంవత్సరం విద్యార్థులకు పోటీ పరీక్షలు నిర్వహించి విజేతలకు బహుమతులు అర్పిస్తూ నివాళులు అర్పిస్తారురాజీవ్ గాంధీ దూరదృష్టితో సెల్ ఫోన్‌లు,ఇంటర్నెట్ లాంటివి తీసుకొచ్చింది రాజీవ్ గాంధీ.యువతకు 21 సంవత్సరాల నుండి 18 సంవత్సరాలకు ఓటు హక్కు కల్పించారు.సాంకేతిక విప్లవాన్ని తీసుకొచ్చి ప్రపంచ దేశాలతో పోటీపడేలా అడుగులు వేశారు..పంచాయిరాజ్ చట్టాన్ని తెచ్చి ,గ్రామీణ ప్రాంతాల్లో స్థానిక సంస్థల బలోపేతం చేశారుఅనేక రకాల సంస్కరణలు తెచ్చిన రాజీవ్ గాంధీకి ఘన నివాళులు.. అర్పిస్తున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## రాజీవ్ గాంధీ గొప్ప నేత

- ఆయన వల్లే నేను మంత్రి స్థాయికి ఎదిగా
- రాజీవ్ గాంధీ ఇచ్చిన రిజర్వేషన్ వల్లనే నేను లీడర్‌గా నిలిచా
- వరంగల్ రాజీవ్ జయంతి వేడుకల్లో రాష్ట్ర మంత్రి కొండా సురేఖ



తెలంగాణ బ్యూరోప్రతినిధిః మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ నాడు ఆయన హయాంలో స్థానిక సంస్థల్లో ఇచ్చిన రిజర్వేషన్ల వ్లలనే తాను ఈనాడు మంత్రి స్థాయికి ఎదిగానని... రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. ఆయన ఇచ్చిన రిజర్వేషన్ వల్లనే తాను లీడర్ గా నిలిచానని అన్నారు. బుధవారం రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా వరంగల్ ఎంజీఎం సెంటర్లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.
అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ... దేశ యువతకు స్ఫూర్తి రాజీవ్ గాంధీ అని... ఆయన ఈ దేశ సమగ్రతను కాపాడేందుకు ఆయన ప్రాణాలర్పించారని మంత్రి కొండా సురేఖ కొనియాడారు. దేశంలో పారదర్శక పరిపాలన అందించడానికి సాంకేతికతను జోడించాలని ఆనాడు రాజీవ్ గాంధీ ఆలోచన చేశారని పేర్కొన్నారు. 18 ఏండ్లు నిండిన వారికి ఓటు హక్కును కల్పించి దేశ భవిష్యత్ ను నిర్ణయించే అవకాశం కల్పించారన్నారు. స్థానిక సంస్థల్లో మహిళా రిజర్వేషన్లు కల్పించిన దార్శనికుడన్నారు. కంప్యూటరును దేశానికి పరిచయం చేసిన మహనీయుడన్నారు.
టెలికాం రంగంతో దేశంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారన్నారు. రాజీవ్ స్ఫూర్తితో ఆనాడు హైదరాబాద్ లో హైటెక్ సిటీకి పునాది పడిందన్నారు. రాజీవ్ స్ఫూర్తితో తెలంగాణను ఆర్థికంగా,సామాజికంగా తమ నాయకుడు రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ముందుకు తీసుకెళుతున్నమన్నారు. సంక్షేమం, అభివృద్ధితో పాటు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ లాంటి సామాజిక సమస్యలకు పరిష్కారం చూపామన్నారు. రాజీవ్ గాంధీని దేశ యువత స్ఫూర్తిగా తీసుకోవాలని మంత్రి సురేఖ సూచించారు.

## కొత్త దిశకు నాంది

- తెలంగాణ మహిళా పోలీసుల తొలి సదస్సు
- మహిళా పోలీస్ శక్తికి అండగా తెలంగాణ ప్రభుత్వం
- వారి అవసరాలను గుర్తించి ప్రత్యేక వేసులుబాటు కల్పిస్తాం
- మహిళా పోలీస్ సదస్సులో మంత్రి సీతక్క



తెలంగాణ బ్యూరోప్రతినిధిః రాజేంద్రనగర్లోని రాజ్ బహదూర్ వెంకట్రామిరెడ్డి తెలంగాణ పోలీస్ అకాడమీ ప్రాంగణంలో తెలంగాణ మహిళా పోలీస్ రాష్ట్రస్థాయి తొలి సదస్సు ఘనంగా ప్రారంభమైంది. మూడు రోజులపాటు జరిగే ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క మహిళా పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. డైరెక్టర్ జనరల్ అధికారులు అభిలాష బిష్ట్, చారు సిన్హా, శికా గోయల్, స్వాతి లక్రా తో పాటు కానిస్టేబుల్ నుండి ఎస్పీ స్థాయి వరకు సుమారు 400 మంది మహిళా పోలీస్ అధికారులు ఈ సదస్సులో పాల్గొన్నారు. సదస్సులో మహిళా పోలీసులు విధి నిర్వహణలో ఎదుర్కొంటున్న సవాళ్లు, అనుభవాలు, మౌలిక వసతుల మెరుగుదల వంటి అంశాలపై చర్చ జరగనుంది. ఈ సందర్భంగా ప్రసంగించిన మంత్రి సీతక్క మహిళా పోలీసుల తొలి సదస్సు నిర్వహిస్తున్నందుకు పోలీస్ శాఖకు అభినందనలు తెలిపారు. మహిళా పోలీసుల సంక్షేమం పట్ల ప్రభుత్వ కమిట్మెంట్కు ఈ సదస్సు ప్రతిబింబిస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హోమ్ మినిస్టర్గా మహిళా శక్తిని ప్రోత్సహిస్తున్నారని, ఈ సదస్సులో మహిళా పోలీసులు ఇచ్చే సలహాలు, సూచనల ఆధారంగా సంక్షేమానికి సంబంధించిన సానుకూల నిర్ణయాలు తప్పకుండా తీసుకుంటారని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు. యూనిఫార్మ్లో ఉన్న అక్కచెల్లెమ్మలకు సెల్యూట్ అంటూ ప్రశంసించారు. ఈ సందర్భంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 1973లో కేరళలో కోజికోడ్లో దేశంలోని తొలి మహిళా పోలీస్ స్టేషన్ను ప్రారంభించిన విషయాన్ని స్మరించుకున్నారు. అదే దిశగా దేశవ్యాప్తంగా మహిళా పోలీస్ స్టేషన్లు ఏర్పడి, న్యాయం కోసం మహిళలు ధైర్యంగా పోలీస్ స్టేషన్లకు వచ్చే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. ఒకప్పుడు పోలీసులు, తాను భిన్న ధ్రువాలుగా ఉన్నామని మారిన పరిస్థితుల్లో తాను ప్రజాసేవలోకి రావాల్సి వచ్చిందని తన ఉద్యమ జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. వృత్తి ధర్మానికి మానవీయతను జోడిస్తే మంచి ఫలితాలు వస్తాయని, కమిట్మెంట్కు, కాన్ఫిడెన్స్కు చిరునామాగా తెలంగాణ మహిళా పోలీసులు నిలుస్తున్నారని మంత్రి సీతక్క అభిప్రాయపడ్డారు. వృత్తి ధర్మం, మాతృత్వం మధ్య మహిళా పోలీసులు ఎదుర్కొనే సంఘర్షణల దృష్ట్యా మెటర్నిటీ సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందని మంత్రి సూచించారు. బొగ్గుబాయిల నుంచి అంతరిక్షం వరకు మహిళలు రాణిస్తున్న ఈ రోజుల్లో మహిళా పోలీసుల ప్రత్యేక అవసరాలను దృష్టిలో పెట్టుకొని పోలీస్ శాఖ అండగా నిలవాలని, సమాజంలో మహిళల పట్ల ఉన్న చిన్నచూపును అరికట్టే బాధ్యత కూడా పోలీసులపైనే ఉందని ఆమె పేర్కొన్నారు. డెడికేషన్, డిసిప్లిన్, డిగ్నిటీతో మహిళా పోలీసులు పనిచేస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని, పోలీస్ స్టేషన్లకు వచ్చే బాధితులకు భరోసాగా నిలవాలని ఆమె సూచించారు. ప్రతి ఏడాది జెండర్ సెన్సిటైజేషన్ ట్రైనింగ్ తప్పనిసరిగా నిర్వహించాలని, మహిళా పోలీసులకు వీక్లీ ఆఫ్, ప్రత్యేక పని వేళల సౌకర్యాలు కల్పించే అంశాన్ని పరిశీలించాలని సీతక్క సూచించారు. మహిళా పోలీసుల అవసరాలను అధ్యయనం చేసి నివేదిక సమర్పిస్తే, వాటి ఆధారంగా చట్టాలు చేయడానికి ప్రభుత్వం ముందుకు వస్తుందని ఆమె స్పష్టం చేశారు. జూనియర్ మహిళా కానిస్టేబుళ్లకు సీనియర్ అధికారులు మెంటర్లుగా మారి మార్గదర్శనం ఇవ్వాలని, సైబర్ క్రైమ్, ఆన్లైన్ హరాస్మెంట్ వంటి కేసులలో ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని, స్ట్రెస్ మేనేజ్మెంట్, కౌన్సెలింగ్ కార్యక్రమాలు తప్పనిసరిగా ఉండాలని మంత్రి చెప్పారు. మహిళా పోలీసుల కృషిని గుర్తించేలా ప్రత్యేక అవార్డులు, ప్రోత్సాహకాలు ఇవ్వాల్సిన అవసరం ఉందని, మెటర్నిటీ, పోస్ట్ డెలివరీ కాలానికి తగినట్లుగా తమిళనాడు తరహాలో ప్రత్యేక యూనిఫార్మ్లు కల్పించడానికి చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న ఉత్తమ పద్ధతులను అధ్యయనం చేసి వాటిని తెలంగాణలో అమలు పరచేందుకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. మహిళా పోలీసులకు అవసరమైన రెస్ట్ రూములు, వెల్నెస్ సెంటర్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు.
ప్రస్తుతం రాష్ట్రంలో 80 వేల మంది పోలీసుల్లో మహిళా పోలీసులు కేవలం 7 వేల మంది మాత్రమే ఉన్నారని, వారి సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉందని సీతక్క గుర్తుచేశారు. మహిళా పోలీసులు ఎదుర్కొంటున్న సమస్యలు, సవాళ్లను అధిగమించడానికి ఈ సదస్సు దోహదపడుతుందన్న నమ్మకాన్ని మంత్రి సీతక్క వ్యక్తం చేశారు. తెలంగాణ మహిళా పోలీస్ రాష్ట్రస్థాయి తొలి సదస్సును ప్రారంభించి ప్రసంగించిన మంత్రి సీతక్కను పోలీసు ఉన్నతాధికారులు సన్మానించారు. తెలంగాణ మహిళా పోలీస్ సదస్సు విచ్చేసిన ఇతర రాష్ట్రాల పోలీసు ఉన్నతాధికారులను, పోలీస్ శాఖలో ఉన్నత స్థానంలో ఉన్న మహిళా పోలీసు అధికారులను మంత్రి అభినందించారు.

## గిరిజన ప్రాంత రైతుల సమస్యలను పరిష్కరిస్తాం

- త్వరలోనే ప్రభుత్వానికి నివేదిక
- రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి గిరిజన ప్రాంత రైతుల సమస్యల పరిష్కారం కోసం త్వరలోనే ప్రభుత్వానికి నివేదిక అందించనున్నట్లు రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి తెలిపారు బీఆర్కేభవన్లోని రైతు కమిషన్ కార్యాలయంలో గిరిజన రైతులు– సాగు సమస్యలపై సమావేశం జరిగింది. కమిషన్ చైర్మన్ కొదండరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కమిషన్ సభ్యులు భూమి సునీల్, రాములు నాయక్, గోపాల్ రెడ్డి, భవానీ రెడ్డి, చెవిటి వెంకన్న, వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి,ఫారెస్ట్ డీసీఎఫ్ రాజారమణ రెడ్డి, సీసీఎల్ఏ, ఐటీడీఏ, ట్రైబల్ వెల్ఫేర్, వ్యవసాయ శాఖ అధికారులు, బ్యాంకర్లు, గిరిజన ప్రాంత రైతులు హాజరయ్యారు. రాష్ట్రంలోని గిరిజన ప్రాంతంలోని ఆదివాసీ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. పలు సందర్భాల్లో కమిషన్ కు గిరిజన రైతులు వచ్చి వారు పడ్తున్న ఇబ్బందులను వివరించడంతో కమిషన్.. ఈ సమావేశాన్ని నిర్వహించింది. గిరిజనులు పడ్తున్న ఇబ్బందుల్లో.. ప్రధానంగా హక్కు పత్రాలు ఉన్నా.. బ్యాంకుల నుండి పంట రుణాలు రావడం లేదు. సాగు భూముల్లో బోర్లు, కరెంట్ సౌకర్యం లేకపోవడం, చివరికి పండించిన పంటను సైతం మార్కెట్లో అమ్ముకునే పరిస్థితి లేదని వివరించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దాదావు 2లక్షల 60వేల గిరిజన రైతులకు పోడు పట్టాలున్నాయి. వీరు రుణాలు పొందడంలో ఇబ్బందులు పడ్తున్నట్లు కమిషన్ దృష్టికి తెచ్చారు. మరోవైపు ఇక ఫారెస్టు, రెవెన్యూ సరిహద్దుల వద్ద గెట్టు సమస్య తీవ్రంగా వుంది. కొన్నిఏజెన్సీ ప్రాంతాల్లో ఫారెస్టు ప్రిలిమినరీ నోటిఫికేషన్ వచ్చింది. కానీ ఫైనల్ నోటిఫికేషన్ రాకపోవడంతో..ఆయా ప్రాంతాల్లో గెట్టు సమస్య వల్ల గిరిజన రైతులు తీవ్రంగా ఇబ్బంది పడ్తున్నారు. అయితే ఈరోజు కమిషన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తే.. గిరిజన రైతుల సమస్యలు పరిష్కరించవచ్చని కమిషన్ చైర్మన్ కొదండరెడ్డి, సభ్యులు భూమి సునీల్ సూచించారు. దీంతో అధికారులు పలు సూచనలు కమిషన్ దృష్టికి తెచ్చారు..అటవీ హక్కుల చట్టంలో పేర్కొన్నట్టుగా ఆర్ఓఎఫ్ఆర్ రికార్డును రెవెన్యూ రికార్డును అనుసంధానం చేయడం ద్వారా చాలా వరకు గిరిజన రైతుల సమస్యలు సాలువ్ అవుతాయన్నారు. 2.భూ భారతి చట్టాన్ని గిరిజన ప్రాంతంలో అమలు చేయడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం. 3.బ్యాంకర్లు కూడా అటవీ హక్కుల రికార్డు ఆధారంగా లోన్లు ఇచ్చే ఏర్పాటు జరగాలి. 4.ఫారెస్టు సెటిల్మెంట్ ప్రక్రియ త్వరతిగతిన పూర్తి చేయాలి. 5.ఫారెస్టు, రెవెన్యూ గెట్టు సమస్యలు ఉన్నచోట రీసర్వే వెంటనే జరగాల్సిన అవసరం ఉందన్నారు.అయితే ఈ సమావేశంలో వచ్చిన సలహాలు సూచనలు విన్నా.. కమిషన్ త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వానికి ఓ నివేదికను అందజేయనున్నట్లు కమిషన్ చైర్మన్ కొదండరెడ్డి తెలిపారు. గిరిజన ప్రాంత రైతుల విషయంలో ప్రభుత్వం, సీయం రేవంత్ రెడ్డి సానుకూలంగా ఉన్నారని గుర్తు చేశారు.

## ప్రాజెక్టులకు కొనసాగుతున్న వరద

### జూరాల 42, ఎస్సారెస్పీ 40 గేట్లు, సాగర్ 26 గేట్లు ఎత్తివేత



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ఎగువ కురుస్తున్న వర్షాలతో తెలంగాణలోని ప్రాజెక్టులుకు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. కాళేశ్వరం దగ్గర గోదావరి ఉధృతంగా ప్రవహిస్తోంది. మేడిగడ్డ బ్యారేజి 85 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ఇన్ఫ్లో, ఔట్ఫ్లో 9,02,550 క్యూసెక్కులుగా ఉంది. వరద ప్రవాహం పెరగడంతో నాగార్జున సాగర్ వద్ద 26 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టుకు ఇన్ఫ్లో 4.10 లక్షల క్యూసెక్కులు కాగా.. ఔట్ ఫ్లో 4.06 లక్షల క్యూసెక్కులగా ఉంది. నీటి సామర్థ్యం 312.04 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 294.55 టీఎంసీల నీరు నిల్వ ఉంది. పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా, ప్రస్తుత నీటిమట్టం 584.20 అడుగులుగా ఉంది.

జూరాల ప్రాజెక్టు 42 గేట్లు, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు 40 గేట్లు ఎత్తివేత

జూరాల ప్రాజెక్టుకు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో 42 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ఇన్ఫ్లో, ఔట్ఫ్లో 2.6 లక్షల క్యూసెక్కులుగా ఉంది. ప్రస్తుత నీటి మట్టం 316.840 మీటర్లుగా ఉంది.
శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు కూడా వరద ప్రవాహం కొనసాగుతోంది. 40 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ఇన్ఫ్లో 1.75 లక్షల క్యూసెక్కులు కాగా.. ఔట్ ఫ్లో 3.41 లక్షల క్యూసెక్కులుగా ఉంది. శ్రీరాం సాగర్ పూర్తిస్థాయి నీటి మట్టం 1091 అడుగులు కాగా.. ప్రస్తుతం 1087 అడుగుల వరకు నీరు చేరింది.

రామన్నగూడెం దగ్గర మొదటి ప్రమాద హెచ్చరిక జారీ

ములుగు జిల్లా రామన్నగూడెంలో గోదావరికి వరద ఉధృతి కొనసాగుతోంది. 15.45 మీటర్లకు గోదావరి నీటి మట్టం పెరిగింది. దీంతో మొదటి ప్రమాద హెచ్చరికను అధికారులు జారీ చేశారు. ముంపు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేశారు.

కోయిల్ సాగర్ ప్రాజెక్టు ఐదు గేట్లు ఎత్తివేత

మహబూబ్నగర్ కోయిల్ సాగర్ ప్రాజెక్టు ఐదు గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ఇన్ఫ్లో, ఔట్ఫ్లో 4500 క్యూసెక్కులుగా ఉంది.

మానేరు నదికి కొనసాగుతున్న భారీ వరద

మానేరు నదికి వరద కొనసాగుతోంది. ఎగువ మానేరు డ్యాం వద్ద ఇన్ఫ్లో 9,734 క్యూసెక్కులగా ఉంది. మిడ్ మానేరుకు భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది. దీంతో ఇన్ఫ్లో15,040, ఔట్ఫ్లో 3140 క్యూసెక్కులగా ఉంది. లోయర్ మానేరు డ్యామ్ వద్ద ఇన్ఫ్లో 1280, ఔట్ఫ్లో 219 క్యూసెక్కులుగా ఉంది

భద్రాచలం దగ్గర గోదావరి ఉధృతి
మొదటి ప్రమాద హెచ్చరిక జారీ

భద్రాచలం దగ్గర గోదావరి ఉగ్రరూపం దాల్చింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో పాటు ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద నీటితో గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో గోదావరి నీటిమట్టం 43 అడుగులకు చేరింది. గోదావరి వద్ద ప్రవాహం భారీగా ఉంది.
9,40,345 క్యూసెక్కుల నీరు విడుదలవుతున్నది. గోదావరి వరద ప్రవాహం వల్ల స్నాన ఘట్టాల వద్ద చాలా మెట్లు వరద నీటిలో మునిగాయి. కల్యాణ కట్ట వరకు వరద నీరు వచ్చి చేరింది. ఈ నేపథ్యంలో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ఈ క్రమంలో నదిలో స్నానాలు ఆచరించే భక్తులు ఎవరూ కూడా లోపలకు వెళ్లొద్దని సూచించారు. మరోవైపు పర్ణశాల వద్ద నార చీరల ప్రాంతం, సీతమ్మ విగ్రహం వరద నీటిలో మునిగాయి. మరోవైపు తుంగభద్ర ప్రాజెక్టు 26 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ఇన్ఫ్లో 1,28,453 కాగా, ఔట్ఫ్లో 1,30,715 క్యూసెక్కులుగా ఉంది.

## లిక్కర్ షాపుల లైసెన్సు ఫీజు పెంపు

- రూ.2లక్షల నుంచి రూ.3లక్షలకు పెంపు
- మద్యం షాపుల లైసెన్సుపై ప్రభుత్వం కీలక నిర్ణయం




తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణలో మద్యం షావుల లైసెన్స్ గడువు మరి కొద్ది రోజుల్లో ముగియనుంది. అలాంటి వేళ రేవంత్ సర్కార్ బుధవారం కీలక నిర్ణయం తీసుకుంది. ఆ క్రమంలో జనాభా ప్రాతిపదికన లిక్కర్స్ షాప్స్ లైసెన్స్ ఫీజును ప్రభుత్వం ఖరారు చేసింది. ఐదు వేల జనాభా ఉన్న ప్రాంతాల్లో వైన్స్ షావు లైసెన్స్ ఫీజు రూ. 50 లక్షలుగా ఖరారు చేసింది. ఇక ఐదు వేల నుంచి 50 వేల వరకు జనాభా ఉంటే.. రూ. 55 లక్షలు, అలాగే 50 వేల నుంచి లక్ష వరకు జనాభా ఉంటే రూ. 60 లక్షలు, లక్ష జనాభా నుంచి ఐదు లక్షల జనాభా ఉంటే.. రూ. 65 లక్షలు, 5 లక్షల నుంచి 20 లక్షల జనాభా ఉన్న ప్రాంతాల్లో లైసెన్స్ ఫీజు రూ. 85 లక్షలు, 20 లక్షలకు పైగా ఉన్న ప్రాంతాల్లో రూ. కోటి పది లక్షల లైసెన్స్ ఫీజు కింద చెల్లించాలని అబ్కారీ శాఖ నిర్ణయించింది.తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 2620 మద్యం దుకాణాలు ఉన్నాయి. అయితే ఈ ఏడాది నవంబర్ 30వ తేదీతో మద్యం షావుల లైసెన్లులు ముగియనున్నాయి. వచ్చే విడతకు సంబంధించిన టెండర్ల ప్రక్రియను అబ్కారీ శాఖ ముందుగానే కసరత్తు చేపట్టింది. అందులోభాగంగానే ఈ లైసెన్స్ ఫీజును నిర్ణయించింది.ప్రస్తుతం టీజీ ఫుడ్స్ పరిశ్రమలో నెలకు 2600 మెట్రిక్ టన్నుల బాలమృతం, బాలమృతం ప్లస్, స్నాక్స్ ఉత్పత్తి జరుగుతుందని, పరిశ్రమకు మరింత సామర్థ్యం ఉందని మంత్రి పేర్కొన్నారు. అందువల్ల పరిశ్రమ కెపాసిటీని పూర్తిస్థాయిలో వినియోగించే చర్యలు తీసుకోవాలని సూచించారు.

## యూరియాపై ఫలించిన ఎంపీల పోరాటం

- రాష్ట్రానికి 50వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరాకు కేంద్రం ఆమోదం
- వారం రోజుల్లో సరఫరా కానున్న యూరియా



తెలంగాణ బ్యూరోప్రతినిధిః రాష్ట్రంలో రైతులకు తగినంత యూరియా సరఫరా చేయాలంటూ కేంద్రంపై తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు చేసిన పోరాటం ఎట్టకేలకు ఫలించింది. తెలంగాణ రాష్ట్రానికి 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసేందుకు కేంద్ర ఎరువులు, రసాయనాల మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది. ఈ మొత్తం ఈ వారంలో తెలంగాణకు సరఫరా చేస్తామని సదరు మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. దీంతో కర్ణాటక నుంచి 10,800 మెట్రిక్ టన్నుల యూరియా షిప్ మెంట్ ప్రారంభం కానుంది. ఈ వారంలో మరో మూడు షిప్మెంట్ల ద్వారా యూరియా సరఫరాకు కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్కు ఆదేశాలు జారి చేసింది. రాష్ట్రంలో యూరియా కొరతపై పార్లమెంట్ ఆవరణలో తెలంగాణ ఎంపీలు ఆందోళనలకు దిగారు. దీంతో తెలంగాణ రైతాంగం యూరియా కోసం పడుతున్న కష్టాలు దేశానికి తెలిసింది. దీంతో కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రిత్వ శాఖ స్పందించింది. కేంద్రం తెలంగాణకు భారీగా యూరియా సరఫరా చేయడంపై రాష్ట్ర ఎంపీలను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభినందించారు. ప్రతి పక్ష పార్టీలు రాజకీయ స్వార్థం కోసం చేసే కుట్రలపై ఆలోచన చేయాలంటూ రైతాంగానికి ఆయన కీలక సూచన చేశారు. తెలంగాణకు కేటాయించిన యూరియా సకాలంలో సరఫరా చేయకుండా కేంద్ర ప్రభుత్వం వివక్ష కారణంగానే రైతులకు ఇబ్బందులు ఏర్పాడ్డాయని తెలిపారు. తెలంగాణ రైతుల శ్రేయస్సు కోసం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. తెలంగాణలో రైతులకు యూరియా అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైతులకు యూరియా సరఫరా చేయకుండా కేంద్రంలోని మోదీ సర్కార్ మీనమేషాలు లెక్కిస్తుందని రాష్ట్ర ప్రభుత్వంలోని అగ్రనేతలు ఆరోపించారు. అంతేకాకుండా.. బీజేపీ యేతర పాలిత రాష్ట్రలపై మోదీ ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తుందంటూ వారు మండిపడ్డారు. యూరియా కొరతపై దేశ రాజధాని ఢిల్లీ సాక్షిగా నిలదీయాలంటూ పార్టీ ఎంపీలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం సూచించిన సంగతి తెలిసిందే.



జీవితం అనే యుద్ధంలో గెలవడానికి ధైర్యాన్ని మించిన ఆయుధం లేదు.
అల్లసాని పెద్దన



చీమను చూసి క్రమశిక్షణ నేర్చుకో. భూమిని చూసి ఓర్పును నేర్చుకో.
కనుపర్తి వరలక్ష్మమ్మ



ఆహారం రుచిగా లేదని ఫిర్యాదు చేసే ముందు తినడానికి ఏమీలేని పేదల గురించి ఆలోచించు.
కప్పగంతుల లక్ష్మణశాస్త్రి

## హైదరాబాద్‌కు బెంగుళూరు, చెన్నై లాంటి నగరాలు పోటీ కాదు

# టోక్యో, న్యూయార్క్ లాంటి నగరాలతో పోటీ

- అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపుకు నాటి కులీ కుతుబ్‌షాహీ నుంచి ఎంతోమంది కృషి
- వారి కృషి వల్లే ప్రపంచ చిత్రపటంలో ఒక గొప్ప నగరంగా హైదరాబాద్‌కు కీర్తి ప్రతిష్టలు
- రాజీవ్ గాంధీ చేసిన కృషి వల్లే దేశంలో ఐటీ రంగం అభివృద్ధి
- తెలంగాణలోనూ హైటెక్ సిటీ అభివృద్ధికి పునాది వేసింది కాంగ్రెస్ ప్రభుత్వమే
- ప్రపంచంలో ప్రసిద్ధిగాంచిన కంపెనీలు ఇక్కడికి వచ్చాయంటే ఆనాటి ముఖ్యమంత్రుల దూరదృష్టినే కారణం
- గచ్చిబౌలిలో డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులకు సీఎం శంకుస్థాపన చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి






తెలంగాణ బ్యూరోప్రతినిధిః రాజీవ్ గాంధీ వల్లే ఐటీ రంగంలో చాలా మంది రాణిస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. హైదరాబాద్ అభివృద్ధిలో ఉమ్మడి రాష్ట్రంలో సీఎంలుగా వ్యవహరించిన చంద్రబాబు నాయుడు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాత్ర ఉందని వెల్లడించారు. 1994 నుంచి 2014 వరకు హైదరాబాద్ను అప్పటి సీఎంలు అభివృద్ధి చేసినట్లు పేర్కొన్నారు. గూగుల్లాంటి ప్రముఖ సంస్థల్లో తెలుగువారు పెద్ద పదవుల్లో ఉన్నారని తెలిపారు. మన ప్రాంత విద్యార్థులు ఇక్కడే చదువుకోవాలని పలు సంస్థలు నిర్మించారని గుర్తు చేశారు. గచ్చిబౌలిలో డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులకు సీఎం శంకుస్థాపన చేశారు. కార్యక్రమానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడారు. హైటెక్ సిటీ కట్టినప్పుడు అవహేళన చేశారు. హైదరాబాద్ నగరం సింగపూర్, టోక్యోతో పోటీ పడుతోంది. మన వద్ద అన్ని ఉన్నప్పుడు చిత్తశుద్ధితో పనిచేయడం కావాలి. అమెరికాలో మన ఐటీ నిపుణులు పని చేయడం ఆపేస్తే స్తంభించిపోతుంది. రాష్ట్రంలో శాంతి భద్రతలతో కూడిన ఉద్యోగ భద్రత ఇచ్చాం. రాబోయే పదేళ్లలో వన్ బిలియన్ డాలర్ల ఎకానమీగా తీర్చిదిద్దుతాం. ఇప్పుడు మూసీ ప్రక్షాళన ఎందుకు అడ్డుకుంటున్నారు. మూసీ మురికిలో బతకాలని పేదలు ఎందుకు అనుకుంటారు? తెలంగాణ రైజింగ్ 2047తో అభివృద్ధి చేసుకుందాం. మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన జరగాలి. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సరైన సౌకర్యాలు లేవు. అన్ని సౌకర్యాలతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు నిర్మించాలని ప్రభుత్వం సంకల్పిస్తుంది. హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకొనే వారికి ప్రజలే అడ్డుకట్ట వేయాలి. మూసీ ప్రక్షాళన, ఫ్యూచర్ సిటీ నిర్మాణం కొంతమందికి ఇష్టం లేదు. తెలంగాణ సమగ్ర అభివృద్ధికి 2047 ప్రణాళికను సిద్ధం చేస్తున్నాం. హైదరాబాద్ పాత బస్తీ.. ఓల్డ్ సిటీ కాదు. ఒరిజినల్ సిటీ. మూసీ ప్రక్షాళనతో ఓల్డ్ సిటీకి పూర్వ వైభవాన్ని తీసుకొస్తాం. అన్ని సౌకర్యాలతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు నిర్మించబోతున్నాం. ప్రభుత్వానికి రూపాయి ఖర్చు లేకుండా కార్యాలయాలు నిర్మిస్తున్నాం. నగర అభివృద్ధి అడ్డుకునే వారు మనకు శత్రువే అని రేవంత్ వ్యాఖ్యానించారు.

# గిరిజన తాండాలకు రోడ్లు



### మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్రంలో అన్ని గిరిజన తాండాలు, గుడాలులో రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాలు అభివృద్ధికై రాష్ట్ర గిరిజన శాఖ ద్వారా 700 కోట్ల రూపాయాలను ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వానికి అందజేయడం జరిగిందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. సచివాలయంలో విలేఖరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, గిరిజన తాండాలను, గుడాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేసేందుకు అమలు చేస్తుందని తెలిపారు. శాఖల అభివృద్ధికై కేంద్రం నుండి రాష్ట్రనికి రావాల్సిన నిధులపై కూడా ప్రత్యేక దృష్టి సారించి రాబట్టేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. ఇప్పటికే తాను కేంద్ర గిరిజన శాఖ మంత్రి ఢిల్లీలో పలుమార్లు కలసి నిధులను విడుదల చేయాలని కోరడమైనదని ఆయన తెలిపారు. రాష్ట్రంలో అన్ని , గురుకుల పాఠశాలలో నాణ్యమైన బోజన సదుపాయాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. గతంలో హాస్టల్‌లలో అల్యూమినియం వంట పాత్రలు వాడకం వలన పలు సమస్యలు వచ్చేవని, వీటి స్థానంలో స్టెయిన్లెస్ స్టీల్ పాత్రలు సరఫరా చేస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా జిల్లా, మండల స్థాయిలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి బోజన నాణ్యతపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. మండల స్థాయిలో ఇతర శాఖల అధికారులతో తప్పనిసరిగా వసతి గృహాలను సందర్శించి ఎక్కడా సమస్య రాకుండా చూసెందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో అన్ని వసతి గృహాలలో కామన్ డైట్‌ను అమలు చేస్తున్నట్లు, అందుకు అవసరమైన కూరగాయలు, గుడ్లు, చికెన్ ఇతర వస్తువుల కొనుగోలు జిల్లా స్థాయిలో టెండర్ల ద్వారా పారదర్శకంగా కొనుగోలు చేసెందుకు ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం దివ్యాంగులకు అందేచేస్తున్న నెలకు రూ.300 పించన్ ను 3000 రూపాయాలకు పెంచాలని కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదించడం జరిగిందని మంత్రి వెల్లడించారు. ఈ విలేఖరుల సమావేశంలో సాంఘిక సంక్షేమ, గురుకుల సంస్థ కార్యదర్శి అలుగు వర్షిని పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి

# ముందుచూపు లేదు

- 51సార్లు డిల్లీ వెళ్ళినా.. యూరియా తెచ్చే తెలివి లేదు
- రైతుల గోడును పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం
- మాజీ మంత్రి హరీష్ రావు



తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్రావు నిప్పులు చెరిగారు. సీఎం రేవంత్కు అందాల పోటీ మీద ఉన్న శ్రద్ధ.. యూరియా మీద లేదాయె అని హరీశ్రావు విమర్శించారు. సిద్దిపేట జిల్లాలోని నంగునూరు మండల కేంద్రంలో కొత్తగా నిర్మించిన బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే హరీష్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. 51సార్లు ఢిల్లీ వెళ్ళిన రేవంత్ రెడ్డికి యూరియా ఇచ్చే తెలివి లేదు, ముందుచూపు లేదు. రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఎమర్జెన్సీ పాలన తెచ్చిండు. ఇప్పటి వరకు ఒక్కసారి కూడా సమీక్ష చేయకుండా, ఇంతటి దుస్థితి తెచ్చిండు రేవంత్ రెడ్డి. కేసీఆర్ రైతులకు అగ్ర తాంబూలం వేస్తే.. రేవంత్ రైతులను అత:పాతాళంలో పడేశారు. కేసీఆర్ గోదావరి జలాలతో రైతుల పాదాలు కడిగాడు రేవంత్ రెడ్డి యూరియా కోసం రైతులతో పోలీసుల కాళ్లు మొక్కిస్తున్నారు. యూరియా ఇవ్వని కాంగ్రెస్ నాయకులకు గ్రామాల్లో తిరిగే హక్కు లేదు. ఊర్లలో కాంగ్రెస్ మంత్రులను, కాంగ్రెస్ నేతలను తిరగనివ్వం.. ఎక్కడిక్కడ అడ్డుకుంటాం. వెంటనే రైతులకు యూరియా అందించాలి లేకుంటే యూరియా కోసం ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరిస్తున్నామని హరీశ్రావు పేర్కొన్నారు. రాష్ట్రంలో యూరియ కొరతతో రైతులు నానా అవస్తలు పడుతున్నారు. రైతులకు కంటి నిండా నిద్ర పట్టడం లేదు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుంభకర్ణుడిల నిద్రిస్తుంది. నాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో చెప్పులు లైన్ల పెట్టే పరిస్థితి నుండి.. కేసీఆర్ ప్రభుత్వంలో చెప్పులకు చెక్ పెట్టి రైతుల చెంతకు యూరియా అందించాం. కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా పెయిల్ అయింది. సగంమంది రైతులకు రుణమాఫీ కాలేదు. వడ్లు అమ్మి మూడు నెలలు అయిన రైతులకు రూ. 1300 కోట్ల బోనస్ డబ్బులు ఇవ్వలేదు. రుణమాఫీ పేరిట రైతులను ఎంతకాలం ఉసూరు పోసుకుంటవ్ రేవంత్ రెడ్డి. రేవంత్ రెడ్డి ఇచ్చింది ఏంటి అన్ని ఎగ్గొట్టడం తప్ప అని హరీశ్రావు ధ్వజమెత్తారు. ఏ ఎన్నికలు పెట్టిన కాంగ్రెస్కు ఆ చేతులే గుణపాఠం చెవుతాయి. అందాల పోటీలకు మీటింగ్లు పెట్టావు కానీ రైతుల కోసం ఎందుకు మీటింగ్లు పెట్టడం లేదు. రేవంత్ రెడ్డి చేతగాని ముఖ్యమంత్రి. బడే బాయ్ చోటా బాయ్ కలిసి రైతులకు ఏం న్యాయం చేశారు. కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు ఏం చేస్తున్నారు. యూరియా ఇవ్వని కాంగ్రెస్ నాయకులకు గ్రామాల్లో తిరిగే హక్కు లేదు. యూరియా ఇవ్వని కాంగ్రెస్ నేతలను ఎక్కడిక్కడ అడ్డుకుంటాం. రేవంత్ నోరు విప్పితే కేసీఆర్ను తిట్టుడు తప్ప ఏం లేదు. వెంటనే రైతులకు యూరియా అందించాలి లేకుంటే యూరియా కోసం ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తాం అని హరీశ్రావు హెచ్చరించారు.

# చిన్నారులకు గుడ్ న్యూస్

- అంగన్‌వాడి చిన్నారులకు త్వరలో బ్రేక్‌పాస్ట్ స్కీమ్
- అంగన్‌వాడి నూతన భవనాల నిర్మాణానికి ఉచిత ఇసుక
- వర్కింగ్ ఉమెన్ హాస్టల్స్‌లో సదుపాయాలను మెరుగుపరుస్తాం
- మహిళా శిశు సంక్షేమ శాఖపై సమీక్షలో మంత్రి సీతక్క

తెలంగాణ బ్యూరో ప్రతినిధి :ఎర్ర మంజిల్లోని మిషన్ భగీరథ కార్యాలయంలో మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యకలాపాలపై మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, జాయింట్ డైరెక్టర్లు, రీజినల్ జాయింట్ డైరెక్టర్లు, అన్ని విభాగాల హెచ్ఓడీలు హాజరయ్యారు.సమావేశంలో నూతన అంగన్వాడి భవనాల నిర్మాణం, అంగన్వాడి కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పన, సాక్షం అంగన్వాడి, ఆరోగ్యలక్ష్మి, మిషన్ వాత్సల్య, మిషన్ శక్తి, చిన్నారులకు యూనిఫాం పంపిణీ, అంగన్వాడీ టీచర్లు మరియు హెల్పర్లకు యూనిఫాం చీరల పంపిణీ, వర్కింగ్ ఉమెన్ హాస్టల్స్ బలోపేతం, చిన్నారులకు విజయ పాల సరఫరా, బ్రేక్ఫాస్ట్ ప్రోగ్రాం, పాలనా కేంద్రాలు, పోషణ్ అభియాన్ తదితర అంశాల్లో సాధించిన ప్రగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ అంగన్వాడి భవనాల నిర్మాణాలను వేగవంతం చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల తరహాలోనే అంగన్వాడి కేంద్రాలకు ఉచితంగా ఇసుక సరఫరా చేస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్లు ఈ విషయంలో చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మంజూరైన 1025 అంగన్వాడి భవనాలలో ఇప్పటివరకు 625 ప్రాంతాల్లోనే స్థలాలు గుర్తించారని.. మిగిలిన ప్రాంతాల్లో స్థల గుర్తింపు తక్షణం పూర్తిచేయాలని సూచించారు. ఒక్కో భవనం నిర్మాణానికి రూ.12 లక్షలు కేటాయించినట్లు గుర్తుచేశారు.పనుల జాతరలో భాగంగా నూతన భవనాల శంకుస్థాపనలు జరగాలని, ఇప్పటికే పూర్తి చేసిన 22 అంగన్వాడి భవనాలను స్థానిక ఎమ్మెల్యేల చేత ప్రారంభించాలన్నారు. అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల యూనిఫాం చీరల తయారీ పూర్త జిల్లా కేంద్రాలకు చేరాయని, వాటిని తక్షణమే పంపిణీ ప్రారంభించాలని తెలిపారు. చిన్నారుల కోసం త్వరలో బ్రేక్ఫాస్ట్ స్కీమ్ను ప్రారంభిస్తున్నామని, ఇప్పటికే హైదరాబాద్లోని 139 అంగన్వాడి కేంద్రాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేసిన ఈ స్కీమ్ కారణంగా పిల్లల హాజరు 30 శాతం పెరిగిందని పేర్కొన్నారు.
ఈ అనుభవంతో త్వరలోనే పలు జిల్లాల్లో బ్రేక్ఫాస్ట్ స్కీమ్ను విస్తరించనున్నట్లు వెల్లడించారు.పిల్లల పోషకాహారాన్ని మెరుగుపరచడం కోసం ప్రతి చిన్నారికి ఉదయం 100 మి.లీ. పాలు అందించే ప్రతిపాదనను పరిశీలిస్తున్నామని, ప్రతి వారం ఒక రోజు ఎగ్ బిర్యానీ, ఒక రోజు వెజిటేబుల్ కిచిడి వడ్డించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అంగన్వాడి కేంద్రాల్లో గర్భిణీలు, బాలింతలు కూర్చునేలా పంపిణీ చేస్తున్న లాంగ్ టేబుల్స్ ఎత్తు పెంచాలని లబ్ధిదారుల అభిప్రాయాల మేరకు మార్పులు చేయాలని ఆదేశించారు.
ప్రస్తుతం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తొమ్మిది వర్కింగ్ ఉమెన్ హాస్టల్స్ సేవలందిస్తున్నాయని, మరో ఐదు హాస్టల్స్ నిర్మాణంలో ఉన్నాయని మంత్రి సీతక్క తెలిపారు. వర్కింగ్ ఉమెన్ హాస్టల్స్లో ప్రస్తుత అవసరాలకు అనుగు ణంగా మరిన్ని సదుపాయాలు కల్పించే దిశగా శాఖ కృషి చేయాలని ఆమె సూచించారు.
అంగన్వాడి సేవలను అందించడంలో ఎక్కడా రాజీ పడొద్దు అని అధికారులను ఆదేశించారు. ఫేస్ రికగ్నిషన్ సిస్టం ద్వారా పోషకాహారం అందిస్తున్న రాష్ట్రాల్లో తెలంగాణ మొదటి స్థానంలో నిలవడం పట్ల మంత్రి సీతక్క సిబ్బందిని అభినందించారు. అంగన్వాడీ కేంద్రాలను దేశానికి ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు.



### టీజీ ఫుడ్స్‌లోని మిషనరీపై
## సేఫ్టీ ఆడిట్ తప్పనిసరిగా జరిపించాలి
**యూనియన్ల పేరుతో విధులకు డుమ్మా కొడితే కఠిన చర్యలు తప్పవు : టీజీ ఫుడ్స్ సమీక్ష సమావేశంలో మంత్రి సీతక్క**

తెలంగాణ బ్యూరోప్రతినిధిః హైదరాబాద్, ఎర్ర మంజిల్లోని మిషన్ భగీరథ సమావేశ మందిరంలో తెలంగాణ ఫుడ్స్ కార్యకలాపాలపై మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో టీజీ ఫుడ్స్ చైర్మన్ ఎం.ఎ. ఫహీం, శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, టీజీ ఫుడ్స్ మేనేజింగ్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో నూతనంగా రూపొందించిన బాలమృుతం మరియు బ్రేక్ఫాస్ట్ పౌడర్ను మంత్రి సీతక్క రుచి చూశారు. పిల్లలకు రుచికరంగా ఉండేలా ఉత్పత్తులను మెరుగుపరచాలని సూచిస్తూ, షుగర్ కంటెంట్ తగ్గించి, మిల్క్ కంటెంట్ పెంచాలని అధికారులను ఆదేశించారు.

# రైతులను మోసం చేయడంలో కాంగ్రెస్, బీజేపీ దొందూదొందే

- ఎరువుల బస్తాలు తెప్పించే విషయం లేదు
- ప్రైవేటు కంపెనీలకు లాభం చేకూరేలా కుమ్మక్కు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః రైతులను మోసం చేయడంలో కాంగ్రెస్, బీజేపీ దొందూదొందేనని బీఆర్ఎస్ నేత కేటీఆర్ విమర్శించారు. హైదరాబాద్లోని నివాసంలో ఆయన బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలపై విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఢిల్లీకి బస్తాలు మోసే ఉన్న శ్రద్ధ.. ఎరువుల బస్తాలు తెప్పించే విషయంలో రేవంత్కు లేదని తేలిపోయింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై బురద జల్లే తాపత్రయం, కేసులు పెట్టేదాంట్లో ఉన్న తాపత్రయం.. సిగ్గులేకుండా తెల్లవారి లేస్తే ఇష్టం వచ్చినట్లు కేసీఆర్పై మాట్లాడే మాటల విషయంలో ఉండే ఆరాటం రైతులకు సాయం చేసే విషయంలో లేదు.
మేం ఏం మాట్లాడినా ఒంటికాలితో మాపైకి లేచే బీజేపీ.. ఇవాళ రైతులు ఇంత అవస్థల్లో ఉంటే స్పందించడం లేదు. ఒక్క కేంద్రమంత్రి, ఒక్క ఎంపీ మాట్లాడడు. రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తుందని అడగడు.
కేంద్రం ఎంత ఎరువులు ఇచ్చిందో చెప్పే పరిస్థితి కూడా కేంద్రమంత్రులు, రాష్ట్రంలోని బీజేపీకి లేకపోవడం అనేది సిగ్గుచేటు. పక్కనే ఏపీలో మంత్రులు ఢిల్లీకి వెళ్లి కేంద్రంలో ఉన్న మంత్రులను పట్టుకొని ఎరువులు తెచ్చుకుంటున్నరు. సీఎం 51సార్లు వెళ్లినా ఇప్పటి వరకు 51 బస్తాలు అదనంగా రాలేదు అన్నారు. ఎనిమిది ప్లస్ ఎనిమిది సున్నా అని మేం ఎప్పుడో చెప్పాం.
ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు, ఎనిమిది మంది కాంగ్రెస్ ఎంపీలు, రాష్ట్రం నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్న కేంద్రమంత్రులు ఇవాళ రైతులకు సాధించింది గుండుసున్నా. కాంగ్రెస్, బీజేపీ రైతులను, ఎరువుల విషయంలో మోసం చేయడంలో దొందూ దొందే అని తేలిపోయింది. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మంచిగానే ఇస్తున్నా కానీ రాష్ట్ర ప్రభుత్వం పంచడం లేదు.. ఇక్కడికి వచ్చాక యూరియా ఏమవుతుందోనని బీజేపీ స్టేట్ ప్రెసిడెంట్ చెబుతున్నడు. అంటే బ్లాక్ మార్కెటింగ్ జరుగుతుందని చెబుతున్నవా? కాంగ్రెస్ నేతలు మధ్యలోనే యూరియా తింటున్నరని చెబుతున్నవా? తింటుంటే మీ ప్రభుత్వం ఏం చెబుతున్నది మేం అడుగుతున్నం. పార్లమెంట్లో తగినంత మొత్తంలో సరఫరా చేశామని చెబుతున్నరు.
మరి బ్లాక్ మార్కెటింగ్ జరుగుతుందా? మరి కేంద్ర వ్యవసాయశాఖ, కేంద్రంలోని సంస్థలు చర్యలు తీసుకోవాలి.
ప్రైవేటు కంపెనీలకు లాభం చేకూరేలా కుమ్మక్కైనట్లుగా వ్యవహారం చేస్తున్నట్లుగా అనుమానం. కావాలని కొంతమందికి లాభం చేసేందుకే ఈ వైఖరి అవలంభిస్తున్నారని అనుమానం.
ఈ విషయంలో దర్యాప్తు జోక్యం చేసుకొని వెంటనే స్పందించాలని కోరుతున్నాం. రామగుండం ఫర్టిలైజర్ ఫ్యాక్టరీని కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు ముందుకు వస్తే వారికి సకల సదుపాయాలు కల్పించింది మా ప్రభుత్వం. మా ప్రభుత్వం సంపూర్ణంగా సహకరించినా ఆ ఫ్యాక్టరీ ఫుల్ కెపాసిటీతో పని చేయడం లేదు. మనదగ్గరే ఫర్టిలైజర్ ఉత్పత్తి.. కొరత ఉండడం అనేది సిగ్గుచేటు కాబట్టి.. ఈ విషయంలో వెంటనే కేంద్రం స్పందించి సమీక్ష చేసి ఫ్యాక్టరీని పూర్తిస్థాయిలో పని చేసేలా చర్యలు తీసుకోవాలి కేటీఆర్ కోరారు.

# బీసీ విద్యార్థులపై ఎందుకు కక్ష

- ఫీజు బకాయిలు వెంటనే చెల్లించాలి
- బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ ఆధ్వర్యంలో మహా ధర్నా



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : 16లక్షల75వేలమంది విద్యార్థుల ఫీజులు చెల్లించాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. జడ్చర్ల పట్టణ కేంద్రంలో వేలాది మంది విద్యార్థులతో మహా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడారు. ముఖ్యమంత్రి చెప్పిన అధికారులు వినట్లే – నిర్లక్ష్యం వహిస్తున్నారు. నిధుల విడుదలకు అడ్డుకట్ట వేస్తూ గాలిలో దీపంలగా మారిన చదువులు. కాంట్రాక్టర్ల బిల్లులు చెల్లిస్తారు!– విద్యార్థుల స్కాలర్షిప్ల చెల్లించరా? అని ప్రశ్నించారు విద్యార్థుల స్కాలర్షిప్ బిల్లులు వందల కోట్లు కూడా చెల్లించడం లేదు.మూడు సంవత్సరాలుగా విద్యార్థుల స్కాలర్షిప్ బిల్లులు చెల్లించడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా ఒక్క రూపాయి స్కాలర్ షిప్ లకు కూడా బిల్లులు ఇవ్వడం లేదన్నారు.వేముల రామకృష్ణ ప్రసంగిస్తూ గత 10 నెలలుగా విద్యార్థులు రోడ్లమీద వచ్చి ఉద్యమాలు చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఆర్థిక శాఖ మంత్రికి కాంట్రాక్టర్లు అంటే చాలా ప్రేమ ఉంది. కానీ విద్యార్థులు అంటే పట్టించుకోవడం లేదు. తన వైఖరి మార్చుకోకపోతే తీవ్రంగా తిరుగుబాటు జరుగుతుందని హెచ్చరించారు. గతంలో స్కాలర్ షిప్ లు, ఫీజుల బకాయిలు చెల్లించాలని కాలేజీ యాజమాన్యాలు నాలుగు రోజులు రాష్ట్ర వ్యాప్తంగా కాలేజీ బంద్ చేస్తే విద్యార్థుల చదువు దెబ్బ తింటుందని కాలేజీ యాజమాన్యాలకు నచ్చజెప్పి పునః ప్రారంభ చేసాము. కానీ ప్రభుత్వానికి బుద్ధి రాలేదు. ఇప్పుడు అన్ని విద్యార్థి సంఘాలు, ప్రజాసంఘాలు కలిపి నిరవదికంగా బంద్ చేస్తామని వేముల రామకృష్ణ హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 20 నెలలు నడుస్తున్న ఇంతవరకు బకాయిలు చెల్లించడానికి ముందుకు రావడంలేదని విమర్శించారు. ఈ 20 నెలల కాలంలో ప్రభుత్వం తెచ్చిన అప్పులు 80వేల కోట్లతే ఆదాయం ఏంటంటే ఒక లక్ష కోట్ల ఆదాయం వచ్చింది. ఇందులో కాంట్రాక్టర్లకు ఎంత చెల్లించారు? ఇతర బిల్లులు ఎన్ని చెల్లించారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.స్కాలర్ షిప్‌లు, ఫీజుల బకాయిలు 8 వేల కోట్లు తక్షణమే చెల్లించాలని కోరారు. ఫీజుల బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలేజీ యాజమాన్యాలు కోర్సు పూర్తి అయిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో ఉన్నత కోర్సులలో సీట్లు వచ్చిన చదవలేక పోతున్నారు. అలాగే ఉద్యోగాలు వచ్చిన సర్టిఫికెట్లు లేక ఉద్యోగాలు కోల్పోతున్నారు. విదేశీ విద్యకు పోలేక పోతున్నారు. ఫీజులు కట్టే సోమత లేని వారు. ఈ స్కీం యున్నదని చదువుకోవడానికి ముందుకు వస్తున్నారు. ప్రభుత్వం మొదటి ప్రాదన్యత ఇచ్చి బడ్జెటు విడుదల చేయాలని కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం రెండు దశలలో బడ్జెట్ విడుదల చేయాలని సూచించారు. లేని పక్షం లో జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్య సభ సభ్యులు ఆర్. కృష్ణయ్య నేతృత్యం లో రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్ల ముట్టడి, ధర్నాలు, నిరసనలు, ర్యాలీలు తప్పవని హెచ్చరించారు. ఈ ర్యాలీ తెలంగాణ రాష్ట్ర జూనియర్ లాయర్ సంఘం అధ్యక్షులు వంశీకృష్ణ: కార్మిక విభాగం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు విజయ్ నర్సింలు మండల అధ్యక్షుడు రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట యాదవ్ రఘు మండల కార్యదర్శి రాము మండల ప్రచార కార్యదర్శి జక్కా చంద్రమోహన్ చంద్రమోహన్మ వంశీ కృష్ణ అధ్యక్షులు తెలంగాణ న్యాయవాదుల సంఘం పాల్గొన్నారు.

**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్** GHMC
సూపరింటెండింగ్ ఇంజనీర్ వారి కార్యాలయం, (KZ), GHMC, సెంట్రల్ జోన్, ఖైరతాబాద్, హైదరాబాద్
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ సంక్షిప్త టెండరు ప్రకటన
నిట్ నెం.32/SE(KZ)/GHMC/TA1/2025-26, తేది: 19-08-2025
క్రమ సంఖ్య: 1 మొత్తం పనుల సంఖ్య: పోర్టబుల్ ట్యాంక్ - 1. అంచనా వ్యయం (రూ. లక్షలలో) : 68.00 లక్షలు. బిడ్స్ సమర్పణకు ప్రారంభ తేది మరియు సమయం : 21-08-2025 మ॥ 3.00 గం॥లకు. బిడ్స్ సమర్పణకు చివరి తేది మరియు సమయం: 25-08-2025 మ॥ 3.00 గం॥లకు. అధికారి పేరు మరియు చిరునామా: SE (KZ), GHMC, ఫోన్ నెం. 8790522144. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా www.eprocurement.gov.in వద్ద చూడవచ్చును.
సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, (KZ), GHMC
DIPR.RO.No.6794-PP/CL/Advt/1/2025-26 , Dt: 20-08-2025

**తెలంగాణ ప్రభుత్వం**
శంకర్‌పల్లి మునిసిపాలిటీ వారి కార్యాలయం, రంగారెడ్డి జిల్లా
కొటేషన్స్ పిలుపు
నెం. E1/MCS/82/2025, తేది: 19-08-2025
శంకర్‌పల్లి మునిసిపాలిటీ కమిషనర్ "1) ఓపెన్ జిమ్ మరియు పిల్లల పార్క్, 2) ఎలక్ట్రానిక్ వస్తువుల కొనుగోలు, సరఫరా & డెలివరీ, 3) స్ట్రైనర్‌తో కూడిన వాటర్ మీటర్ వాల్ట్‌మన్ రకం 80mm 100mm, 125mm & 150mm సైజుల మెకానికల్ మీటర్ 4) పారిశుధ్య వాహనాల నిర్వహణ, 5) తెలంగాణ వనమహోత్సవం కార్యక్రమం కోసం మొక్కల కొనుగోలు, సరఫరా & డెలివరీ, 6) ఇతర వస్తువులు. శంకర్‌పల్లి మునిసిపాలిటీలో" ఆసక్తిగల సంస్థలు/కన్సల్టెన్సీ/ఏజెన్సీలు 27-08-2025 నాటికి మ॥ 3.00 గంటల వరకు ఈ కార్యాలయానికి సీల్డ్ కవర్లలో కొటేషన్లను పంపాలని కోరారు.
మరిన్ని వివరాల కోసం మున్సిపల్ కమిషనర్ (7331127776) మరియు అసిస్టెంట్ ఇంజనీర్ (7337323577)లను కార్యాలయ వేళల్లో సంప్రదించండి.
DIPR.RO.No.6775-PP/CL/Advt/1/2025-26 , Dt: 20-08-2025 సం/- కమీషనర్, శంకర్‌పల్లి మునిసిపాలిటీ

**తెలంగాణ ప్రభుత్వం**
**హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ** hmda Growing Global
అర్బన్ ఫరెస్ట్రీ
5వ అంతస్తు, నార్త్ వింగ్, స్వర్ణజయంతి కమర్షియల్ కాంప్లెక్స్, అమీర్‌పేట్, హైదరాబాద్
సంక్షిప్త టెండరు ప్రకటన
Rc.No.09/UF/HMDA/2010, Dated: 19-08-2025
HMDA జయంతిలు / వర్ధంతి సందర్భాలలో, HMDA చేపట్టే ఇతర సందర్భాలలో, VIPలు & VVIPలకు పుష్పగుచ్ఛాల సరఫరా మరియు ఇతర HMDA వ్యవస్థీకృత కార్యక్రమాలు/సందర్భాలలో ప్రముఖ నాయకుల విగ్రహాలకు పూల అలంకరణ కోసం (1) సంవత్సరం పాటు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫామ్‌లో ఇలాంటి పనులను అమలు చేయడంలో అనుభవం ఉన్న ఏదైనా రాష్ట్ర లేదా కేంద్ర ప్రభుత్వ విభాగాలు / సంస్థలలోని రిజిస్టర్డ్ కాంట్రాక్టర్లు / సరఫరాదారుల నుండి HMDA టెండర్లను ఆహ్వానిస్తోంది. టెండర్ దాఖలు చేయడానికి చివరి తేదీ 26.08.2025. మరిన్ని వివరాల కోసం దయచేసి ఇ-ప్రొక్యూర్‌మెంట్ వెబ్‌సైట్ http://tender.telangana.gov.in ని సందర్శించండి.
సం/- డైరెక్టర్, అర్బన్ ఫారెస్ట్రీ, HMDA
DIPR.RO.No.6802-PP/CL/Advt/1/2024-25 , Dt: 20-08-2025

సూర్య
హైదరాబాద్
గురువారం
21 ఆగస్టు 2025

సంపాదకీయం
editpage@suryaa.com

# 'సూపర్‌సాలిడ్ కాంతి' తో కొత్త విప్లవం!

ఢిల్లీ: ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా పై దాడి జరిగింది. సివిల్ లైన్స్‌లోని అధికారిక నివాసంలో 'జన్ సున్వాయ్' నిర్వహిస్తున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు భాజపా వర్గాలు వెల్లడించాయి. 35 ఏళ్ల వయసున్న ఓ వ్యక్తి ఈ దాడికి పాల్పడినట్లు తెలిపాయి. తొలుత అతడు కొన్ని పేపర్లను సీఎంకు అందించిన తర్వాత ఈ దాడికి పాల్పడినట్లు తెలుస్తోంది. ఈ ఘటనను భాజపా ఢిల్లీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్దేవ్ ఖండించారు. పోలీసులు దీనిపై దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం.

**అసలేం జరిగిందంటే..! :** ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు ఢిల్లీ సీఎం రేఖా గుప్తా తన అధికారిక నివాసంలో ప్రతివారం 'జన్ సున్వాయ్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఫిర్యాదు చేసేందుకు వచ్చిన ఓ యువకుడు కొన్ని పేపర్లను ముఖ్యమంత్రికి అందించాడు. అంతలోనే గట్టిగా అరుస్తూ సీఎంపై దాడి చేశాడు. దీంతో వెంటనే అప్రమత్తమైన వ్యక్తిగత భద్రతా సిబ్బంది నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అతడిని రాజ్‌కోట్‌కు చెందిన వ్యక్తిగా గుర్తించినట్లు సమాచారం. ఊహించని పరిణామంతో ముఖ్యమంత్రి షాక్కు గురైనట్లు తెలుస్తోంది. ఆమెను వెంటనే వైద్య పరీక్షల కోసం ఆసుపత్రికి తరలించినట్లు తెలుస్తోంది.

ముఖ్యమంత్రిపై దాడిని రాజకీయ పక్షాలు ఖండించాయి. ఢిల్లీ మంత్రి మంజీందర్ సింగ్ సిర్సా మాట్లాడుతూ.. ఢిల్లీ ప్రజల కోసం తీవ్రంగా శ్రమిస్తోన్న ముఖ్యమంత్రిపై దాడి చేయడం దారుణమన్నారు. ఇది ప్రత్యర్థుల కుట్ర కావచ్చని అనుమానం వ్యక్తంచేశారు. దీనిలో ఏదైనా రాజకీయ పార్టీ ఉందా? అన్న కోణంలోనూ దర్యాప్తు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత ఆతిశీ కూడా ఈ ఘటనను ఖండించారు. ప్రజాస్వామ్యంలో హింసకు చోటు లేదన్నారు. నిందితులపై ఢిల్లీ పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నామని చెప్పారు. ముఖ్యమంత్రి క్షేమంగా ఉన్నారని భావిస్తున్నామన్నారు.

ఈ దాడిని ఖండించిన ఢిల్లీ కాంగ్రెస్.. దురదృష్టకరమైన ఘటన అని పేర్కొంది. ముఖ్యమంత్రికే రక్షణ లేకుంటే సాధారణ మహిళల పరిస్థితి ఏంటని ఢిల్లీ కాంగ్రెస్ అధ్యక్షుడు దేవేందర్ యాదవ్ ఆందోళన వ్యక్తంచేశారు.

# భారత్‌పై అమెరికా ద్వంద్వ వైఖరి

- నిజమైన శత్రువును కాకుండా ఎప్పుడూ భారత్ నే టార్గెట్ చేస్తోంది
- దాదాపు 35 ఏళ్ల క్రితం నుంచి ఇదే పరిస్థితి
- 1989లోనే ఇండియాపై యూఎస్ 'సూపర్ 301' చర్యలు
- అన్ని రంగాలలో భారత్ అభివృద్ధికి అడ్డు పుల్లలు
- 'రష్యా, చైనాల నుంచి భారత్ ను దూరం చేయడానికి ఎడతెగని ప్రయత్నాలు

న్యూఢిల్లీ : "అగ్రరాజ్యం అమెరికా భారత్ పట్ల ద్వంద్వ వైఖరి ప్రదర్శిస్తోంది. మనం పోటీప డుతున్న ప్రతి రంగంలోనూ అది అడ్డంకులు సృష్టిస్తోంది" అని భారత వాణిజ్య శాఖామంత్రి పేర్కొన్నారు. వాస్తవానికి ఈ ఆరోపణ ఇప్పటిది కాదు. దాదాపు 35 ఏళ్ల క్రితం నాటిది. 1989లో ఇండియాపై యూఎస్ 'సూపర్ 301' చర్యలు చేపట్టింది. దీనిని విమర్శిస్తూ రాజీవ్ గాంధీ సర్కార్లోని వాణిజ్య మంత్రి దినేశ్ సింగ్ చేసిన ఆరోపణలే అవి.

**భారత్ అంటే ఎందుకు అంత అక్కసు? :** సహజ సిద్ధంగా పెట్టుబడిదారీ దేశమైన అమెరికా, ఎప్పుడూ స్వలాభమే తప్ప, పక్కవాళ్ల గురించి పట్టించుకోదు. అందుకే తమకు పోటీగా వచ్చే దేశాలను లక్ష్యంగా చేసుకుంటుంది. ఒకవేళ వాటిని ఏమీ చేయలేని పరిస్థితి ఏర్పడితే, అప్పుడు భారత్ను లక్ష్యంగా చేసుకుంటుంది. వినడానికి ఇది విడ్డూరంగా ఉన్నా, చరిత్రను పరిశీలిస్తే అదే వాస్తవమని తెలుస్తుంది.

**జపాన్ పై గురి పెడితే, భారత్ కు దెబ్బపడింది! :** ప్రస్తుత చైనా లాగే, 1980ల్లో అమెరికా ఆర్థిక వ్యవస్థకు జపాన్ గట్టిపోటీ నిచ్చింది. దీనితో జపాన్ను లక్ష్యంగా చేసుకుని అమెరికా చేపట్టిన చర్యలు భారత్ను ఇబ్బందిపెట్టాయి. సింపుల్గా చెప్పాలంటే భారత్ బాధిత దేశమయ్యింది. అది చరిత్ర. కానీ దాదాపు 35 ఏళ్ల తరువాత ఇది మళ్లీ రిపీట్ అయ్యింది. అమెరికాకు భారత్ లక్ష్యంగా మారింది. ఎలా అంటే?

**ఇప్పుడు చైనా టార్గెట్– కానీ భారత్ పై ప్రభావం :** 2025లో చైనాను లక్ష్యంగా చేసుకొని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వాణిజ్య యుద్ధం మొదలుపెట్టారు. యూఎస్ నుంచి తయారీ రంగాన్ని (మాన్యుఫాక్చురింగ్ సెక్టార్) చైనా లాగేసుకుంటోందని, అలాగే ద్వైపాక్షిక వాణిజ్యంలో చైనాయే లాభపడుతోందని ట్రంప్ ఆరోపించారు. అందుకే ఈ టారిఫ్ వార్ అని ఆయన బహిరంగంగా ప్రకటించారు కూడా. కానీ క్రమంగా పరిస్థితులు అన్నీ తారుమారు అయ్యాయి. భారీగా వాణిజ్య మిగులు ఉన్న చైనాకు మినహాయింపులు ఇచ్చిన ట్రంప్ సర్కార్, ఇప్పుడు భారత్ను లక్ష్యంగా చేసుకుంది. చైనాపై విధించిన ప్రతీకార సుంకాల అమలుకు నవంబర్ 10 వరకు గడువు పొడగించిన యూఎస్, భారత్కు మాత్రం ఏమాత్రం మినహాయింపులు ఇవ్వలేదు. పైగా వాణిజ్య చర్చలను కూడా నిలిపివేసింది. అంటే అగ్రరాజ్యం అమెరికా చైనాపై గురిపెడితే, అది వచ్చి భారత్కు తగిలింది. వాస్తవానికి రష్యా నుంచి భారత్, చైనా రెండూ చమురు కొనుగోలు చేస్తున్నాయి. కానీ అగ్రరాజ్యం కేవలం భారత్నే లక్ష్యంగా చేసుకుంది. చైనాకు 90 రోజుల పాటు అదనపు సుంకాల నుంచి మినహాయింపు ఇచ్చింది. చైనాపై ఆంక్షలు విధిస్తే అంతర్జాతీయంగా చమురు రేట్లు పెరిగే అవకాశం ఉందంటూ అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో దీనిని సమర్థించే ప్రయత్నం చేశారు. ఇది భారత్ పట్ల యూఎస్ అనుసరిస్తున్న ద్వంద్వ వైఖరిని తేటతెల్లం చేస్తుంది.

**అమెరికన్ల శ్రమ వృథా! :** భారత్పై అమెరికా తీసుకుంటున్న చర్యలను ఆ దేశ మాజీ ఎన్ఎస్ఏ జాన్ బోల్టన్ తీవ్రంగా తప్పుపట్టారు. చైనా విషయంలో ఉదారంగా ఉండి, భారత్పై కఠిన వైఖరి అనుసరిస్తున్న ట్రంప్ను విమర్శించారు. ట్రంప్ చర్యల వల్ల 'రష్యా, చైనాల నుంచి భారత్ను దూరం చేయడానికి ఏళ్ల తరబడి అమెరికన్లు పడిన శ్రమ వృథాగా మారింది' అని ఆయన వ్యాఖ్యానించారు.

**సూపర్ 301 అంటే ఏమిటి? :** 1980ల్లో జపాన్ ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. అప్పట్లో అమెరికా, జపాన్లు టెక్నాలజీ విషయంలో పరస్పర సహకారంతో ముందుకు వెళ్లేవి. కానీ వాణిజ్యం విషయంలో మాత్రం రెండు దేశాల మధ్య గట్టి పోటీ ఎదురైంది. వాస్తవానికి ఇరుదేశాల ద్వైపాక్షిక వాణిజ్యంలో జపాన్కు మిలియన్ల కొద్దీ మిగులు ఉండేది. దీనిపై ఆనాటి అమెరికా పత్రికలు తీవ్ర విమర్శలు చేసేవి. అంటే జపాన్ ఆర్థిక వృద్ధి అమెరికాకు కంటగింపుగా ఉండేది.

**జపాన్ పై ఒత్తిడి :** ఈ నేపథ్యంలో 1981లో రొనాల్డ్ రీగన్ అమెరికా అధ్యక్షుడు అయ్యారు. ఆయన పదవిలోకి రాగానే వాణిజ్య లోటు తగ్గించడానికి జపాన్పై ఒత్తిడి తీసుకువచ్చాడు. అమెరికా కోసం జపాన్ ఆర్థిక వ్యవస్థను తెరవాలని కోరాడు. అయితే 1988లో జార్జ్ హెచ్డబ్ల్యూ బుష్ జపాన్ విషయంలో కఠిన చర్యలకు దిగాడు. తన ప్రభుత్వ హయాంలో ఓమ్ని బస్ ట్రేడ్ అండ్ కాంపిటేటివ్నెస్ యాక్ట్, 1974, అలాగే అమెరికా ట్రేడ్ యాక్ట్ సెక్షన్ 301లకు సవరణలు చేయించాడు. దీని ద్వారా అసమంజస వాణిజ్య విధానాలు అనుసరిస్తున్న దేశాలను గుర్తించి, వాటిపై ఆంక్షలు విధించాడు. దీనితో 'సెక్షన్ 301'ను 'సూపర్ 301'గా పిలవడం మొదలుపెట్టారు. అప్పట్లో పారిశ్రామికవేత్తగా ఉన్న డొనాల్డ్ ట్రంప్, జపాన్, అమెరికన్ల రక్తం పీల్చేస్తోందంటూ విమర్శలు గుప్పించారు. వాస్తవానికి సూపర్ 301ను దీనిని జపాన్ను లక్ష్యంగా చేసుకొని తీసుకువచ్చారు. కానీ చివరికి ఇది భారత్ను ఇబ్బందులకు గురిచేసింది.



**జపాన్ను విడిచిపెట్టి – భారత్ను లక్ష్యంగా చేసుకున్నారు! :** 1989 మే నెలలో అమెరికా సూపర్ 301 దేశాల జాబితాను విడుదల చేసింది. అందులోని 8 దేశాల్లో జపాన్, బ్రెజిల్ సహా భారత్ కూడా ఉంది. ఆనాడు అమెరికాతో చేసే వాణిజ్యంలో భారత్కు కేవలం 690 మిలియన్ డాలర్ల మిగులు మాత్రమే ఉండేది. జపాన్కు మాత్రం బిలియన్ల డాలర్ల మేర వాణిజ్య మిగులు లభించేది. ఈ పరిస్థితుల్లో రాజీవ్ గాంధీ సర్కార్ అధికారం కోల్పోయి, వీపీ సింగ్ భారత ప్రధాని అయ్యారు. ఆయన కూడా రాజీవ్ గాంధీలానే అమెరికా ఒత్తిడికి ఏమాత్రం తలొగ్గలేదు. దీనితో భారత్కు అత్యాధునిక టెక్నాలజీ రాకుండా, అమెరికా ఎగుమతులు నిలిపివేసింది. దీనితో ఇరుదేశాల మధ్య వాణిజ్య యుద్ధం ప్రారంభమైంది. అప్పట్లో భారత్ బీమా రంగంలోకి తమ కంపెనీలకు అనుమతి ఇవ్వాలని అమెరికా డిమాండ్ చేసింది. అంతేకాదు సినీరంగం, హోమ్ వీడియోస్ మార్కెట్లో అవకాశాలు కల్పించాలని, యూఎస్ కంపెనీలకు ఇండియన్ సంస్థల్లో 50 శాతం వాటా కొనుగోలు చేయడానికి అవకాశం కల్పించాలని అమెరికా డిమాండ్ చేసింది. కానీ భారత్ వీటికి ఒప్పుకోకుండా, చాలా సహనం వహించింది. చివరికి జపాన్ను వదిలిపెట్టిన అమెరికా నేరుగా భారత్ను లక్ష్యంగా చేసుకుంది. ఎలా అంటే? అప్పట్లో ఏ దేశంపైనైనా చర్యలు తీసుకోవాలంటే, యూఎస్టీఆర్ దర్యాప్తు చేపట్టి, సదరు దేశం వల్ల అమెరికా కంపెనీలు ఎంతమేర నష్టపోతున్నాయో గుర్తించాలి. దీని వల్ల భారత్పై విధించిన ఆంక్షలు తొలగించడంలో బాగా జాప్యం జరిగింది. 1990 ఏప్రిల్లో జరిగిన చర్చల వల్ల సూపర్ 301 దేశాల జాబితా నుంచి జపాన్, బ్రెజిల్లను అమెరికా తప్పించింది. కానీ భారత్పై కొంతకాలం పాటు ఆ ఆంక్షలు కొనసాగాయి. అయితే చివరికి భారత్పై అమెరికా ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

**భారత్ ఆర్థిక పురోగతి :** ఆ తరువాత కాలంలో పీవీ నరసింహారావు ప్రభుత్వం డాక్టర్ మన్మోహన్ సింగ్ ఆధ్వర్యంలో భారత ఆర్థిక వ్యవస్థలో కీలక సంస్కరణలు చేపట్టింది. దీనితో మనదేశం ఆర్థికంగా గొప్ప పురోగతి సాధించింది. మొత్తానికి ఈ చరిత్ర అంతా గమనిస్తే, అమెరికా తమకు పోటీ ఇచ్చే దేశాలపై చర్యలకు ఉపక్రమించి, తరువాత వాటితో ఏమాత్రం సంబంధం లేని భారత్ లాంటి దేశాలను లక్ష్యంగా చేసుకుంది. దీనికి సూపర్ 301 ఓ బలమైన ఉదాహరణ.

## ఉప రాష్ట్రపతి పదవికి ఎన్డీయే అభ్యర్థి

**సీపీ రాధాకృష్ణన్ నామినేషన్**

**విజయంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ధీమా**



న్యూఢిల్లీ: ఎన్డీయే ఉప రాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ బుధవారంనాడు తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు అమిత్షా, రాజ్నాథ్ సింగ్, నితిన్ గడ్కరి, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సహా పలువురు మంత్రుల సమక్షంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను రాధాకృష్ణన్ సమర్పించారు. నామినేషన్ ప్రక్రియలో భాగంగా నాలుగు సెట్ల పేపర్లు దాఖలు చేశారు. తొలి సెట్కు చీఫ్ ప్రపోజర్గా ప్రధాని ఉన్నారు. నామినేషన్ పత్రాల దాఖలుకు ముందు సీపీ రాధాకృష్ణన్ ప్రేరణా స్థల్ వద్ద మహాత్మాగాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. నామినేషన్ పత్రాల దాఖలు అనంతరం సీపీ రాధాకృష్ణన్ విజయంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేసారు. నామినేషన్ పత్రాల దాఖలుకు మంత్రులు, ఎన్డీయే నేతలతో కలిసి వెళ్లామని, ఉపరాష్ట్రపతి పదవికి రాధాకృష్ణన్ వన్నెతెస్తారని, దేశం మరింత ప్రగతి పథంలోకి వెళ్తుందని ప్రధాని ఆశాభావం వ్యక్తం చేశారు సెప్టెంబర్ 9న ఉప రాష్ట్రపతి ఎన్నికల జరగనుండగా, విపక్ష 'ఇండియా' కూటమి ఇప్పటికే తమ అభ్యర్థిని ప్రకటించింది. దీంతో ఎన్నిక అనివార్యమైంది. ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా మాజీ న్యాయమూర్తి బి.సుదర్శన్ రెడ్డిని విపక్ష కూటమి ఎంపిక చేసింది.

# ఆరోపణల ఆధారంగానే పదవులు ఊడుతాయా?

- పీఎం, సీఎం తొలగింపు బిల్లులపై ఎంపీల నిరసన..
- ఆరోపణలు, అరెస్టుల ఆధారంగానే పదవీ గండం
- కొత్త బిల్లులు "పూర్తిగా విధ్వంసకరమైనవని ఆగ్రహం
- సంయుక్త పార్లమెంటరీ కమిటీకి బిల్లులు

న్యూఢిల్లీః కోర్టులో దోషిగా నిరూపణ కాకముందే పదవి నుంచి తొలగించేందుకు కొత్త చట్టాలను తీసుకురావాలని బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, ఈ కొత్త బిల్లులు "పూర్తిగా విధ్వంసకరమైనవి" అంటూ విపక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ముఖ్యమంత్రులు, మంత్రులు, చివరికి ప్రధానమంత్రిని కూడా కేవలం ఆరోపణల ఆధారంగా, కోర్టులో దోషిగా నిరూపణ కాకముందే పదవి నుంచి తొలగించేందుకు కొత్త చట్టాలను తీసుకురావాలని బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, ఈ కొత్త బిల్లులు "పూర్తిగా విధ్వంసకరమైనవి" అంటూ విపక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. బుధవారం లోక్సభలో ఈ బిల్లులపై తీవ్ర గందరగోళం చెలరేగింది. ప్రతిపక్ష ఎంపీలు బిల్లుల కాపీలను చించి, సభలో నిరసన వ్యక్తం చేశారు. "ఓట్ల దొంగతనం" ఆరోపణల తో ప్రతిపక్షాలు పోరాడుతున్న సమయంలో ఇలాంటి బిల్లులు రావడంపై ఎన్డీఏ యేతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా మండిపడుతున్నారు. ఈ మూడు బిల్లులను అవినీతి నిరోధక చర్యలుగా ప్రభుత్వం పేర్కొంటుండగా, వాటిపై ప్రతిపక్షాల నుంచి నిరసన రావడంతో వాటిని ఇప్పుడు సంయుక్త పార్లమెంటరీ కమిటీకి పంపించారు.

**'దోషిగా నిరూపించ బడేవరకు నిర్దోషి' అనే సూత్రానికి విరుద్ధం :** కేంద్ర హోం మంత్రి అమిత్ షా సంబంధిత మూడు బిల్లులను ప్రవేశపెట్టేందుకు సభలోకి రాగానే, కాంగ్రెస్ ఎంపీ మనీష్ తివారీ లేచి నిలబడ్డారు. "భారత రాజ్యాంగం చట్టబద్ధ పాలనను చెబుతోంది. దాని ప్రకారం, ఒక వ్యక్తి దోషిగా నిరూపితం అయ్యే వరకు నిర్దోషిగా పరిగణించాలి. ఈ బిల్లులు ఆ సూత్రాన్నే మార్చడానికి ప్రయత్నిస్తున్నాయి" అని ఆయన ఆరోపించారు. ఈ బిల్లు "పూర్తిగా విధ్వంసకరమైనది" అని పేర్కొన్న ఆయన, ముఖ్యంగా ప్రధానమంత్రికి వర్తించే రాజ్యాంగ సవరణ బిల్లును ప్రస్తావిస్తూ "ఇది ఒక కార్యనిర్వాహక సంస్థ అధికారిని ప్రధానమంత్రికి బాస్గా మారుస్తుంది" అని దుయ్యబట్టారు. ఈ బిల్లులు ఆర్టికల్ 21లోని ప్రాథమిక హక్కులను ఉల్లంఘిస్తాయని కూడా ఆయన వాదించారు. ఈ వివాదాస్పద బిల్లుల ప్రకారం ఒక ముఖ్యమంత్రి, మంత్రి లేదా ప్రధాని అయినా, ఒక తీవ్రమైన నేరంపై అరెస్ట్ అయ్యి లేదా నిర్బంధంలో ఉండి 30 రోజులు పూర్తయితే వారి పదవిని కోల్పోతారు. అయితే, ఆ నేరానికి కనీసం ఐదేళ్ల జైలు శిక్ష ఉండాలి. ఇదే 'విచారణా సంస్థలను న్యాయమూర్తులుగా, అమలు చేసే వారిగా' మారుస్తుంది.

ఏఐఎంఐఎం అధ్యక్షుడు, న్యాయవాది అసదుద్దీన్ ఒవైసీ కూడా ఈ బిల్లులను వ్యతిరేకించారు. "ఈ బిల్లులు అధికారాల విభజన సూత్రాన్ని ఉల్లంఘిస్తున్నాయి. సీబీఐ, ఈడీ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలను ఉపయోగించి ప్రతిపక్ష నాయకులను లక్ష్యంగా చేసుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్న సమయంలో, ఈ బిల్లులు ఆ సంస్థలకు న్యాయమూర్తిగా వ్యవహరించడానికి, శిక్షలను అమలు చేయడానికి అపరిమితమైన అధికారాలను ఇస్తాయి" అని ఒవైసీ వాదించారు.

**ఏ బిల్లులు చట్టాలు కావచ్చు? :** ప్రధానమంత్రి, రాష్ట్రాలు, ఢిల్లీ కేంద్ర పాలిత ప్రాంతం కు సంబంధించిన రాజ్యాంగ సవరణ బిల్లుకు లోక్సభ, రాజ్యసభల్లో మూడింట రెండు వంతుల మెజారిటీ అవసరం. అయితే, అధికార కూటమికి అంత మెజారిటీ లేనందున ఈ బిల్లు ఆమోదం పొందే అవకాశం లేదు. కానీ, జమ్మూ–కశ్మీర్, ఇతర కేంద్ర పాలిత ప్రాంతాలకు సంబంధించిన రెండు బిల్లులకు సాధారణ మెజారిటీ చాలు. ఈ రెండింటిని ప్రభుత్వం సులభంగానే ఆమోదింపజేయగలదు.



ఈ వ్యూహంపై ప్రతిపక్షాలు, విశ్లేషకులు మాట్లాడుతూ, "ఇలాంటి చట్టాలను తీసుకురావడం వల్ల కేంద్రానికి జమ్మూ–కశ్మీర్ వంటి ప్రాంతాల్లో ఎన్నికైన నాయకులను దోషిగా నిరూపించకముందే తొలగించే అధికారం వస్తుంది" అని పేర్కొంటున్నారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఈ బిల్లులను "ఒకే వ్యక్తి–ఒకే పార్టీ–ఒకే ప్రభుత్వం" వ్యవస్థను పటిష్టం చేయడానికి చేస్తున్న ప్రయత్నంగా అభివర్ణించారు. "ఇది సూపర్ ఎమర్జెన్సీ కంటే కూడా ఎక్కువ. ఇది భారతదేశ ప్రజాస్వామ్యానికి మరణ శాసనం" అంటూ మమతా బెనర్జీ ఎక్స్ లో పోస్ట్ చేశారు. అయితే, కేంద్ర ప్రభుత్వం మాత్రం, తీవ్రమైన నేరారోపణలు ఎదుర్కొంటున్నవారు "రాజ్యాంగ నైతికతకు, మంచి పాలనకు అడ్డు తగలవచ్చు" అని వాదిస్తోంది.

## జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హెూదా

**లోక్‌సభలో 3 కీలక బిల్లులు, జేపీసీకి పంపిన కేంద్రం**

**వ్యతిరేకించిన విపక్ష ఇండియా కూటమి నేతలు**

**నిరసనలు ఆపకపోవడంతో సభ పలుమార్లు వాయిదా**



న్యూఢిల్లీః కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం.. 3 కీలక బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టింది. వీటిపై ప్రతిపక్షాలు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నాయి. మరీ ముఖ్యంగా సీఎంలు గానీ, పీఎం గానీ ఏదైనా కేసులో అరెస్ట్ అయి 30 రోజుల కంటే ఎక్కువ రోజులు జైలులో ఉంటే.. వారిని పదవి నుంచి తొలగించేలా తీసుకువచ్చిన బిల్లుపై ప్రతిపక్షాలు తీవ్ర వ్యతిరేక గళం వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే లోక్‌సభలో ఉదయం నుంచి తీవ్ర గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ప్రతిపక్షాల ఆందోళనలు, విమర్శలు, గందరగోళం మధ్యే.. 3 బిల్లులను కేంద్రమంత్రి అమిత్ షా.. లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఆ తర్వాత ఈ 3 బిల్లులను.. జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ)కి పంపిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వం తరఫున కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా.. ఈ 3 బిల్లులను లోక్‌సభ ముందుకు తీసుకువచ్చారు. 130వ రాజ్యాంగ సవరణ బిల్లు 2025 , జమ్మూ కశ్మీర్ పునర్వ్యవస్థీకరణ బిల్లు 2025 , కేంద్ర పాలిత ప్రాంతాల (సవరణ) బిల్లు 2025 వంటి 3 కీలక బిల్లులను బుధవారం.. కేంద్రమంత్రి అమిత్ షా.. లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అయితే ఇందులో రాజకీయ నేతలకు సంబంధించిన నేరాలపై కీలక బిల్లులను ప్రవేశ పెట్టారు. ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి, కేంద్రమంత్రులు ఎవరైనా తీవ్రమైన నేరాల్లో ఆరోపణలు ఎదుర్కొంటూ.. 30 రోజుల కంటే ఎక్కువ జైల్లో ఉంటే వారి పదవి ఆటోమేటిక్‌గా రద్దు అయ్యేలా సరికొత్త బిల్లును కేంద్రం ప్రవేశపెట్టింది.



# భారత్-చైనాల మధ్య త్వరలో సరిహద్దు నిర్ధారణ

- త్వరలో ప్రక్రియ ప్రారంభం కానున్నట్లు మీడియా కథనాలు
- చైనా ప్రత్యేక ప్రతినిధి వాంగ్యీ, భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోభాల్ నడుమ చర్చలు
- సరిహద్దుల్లోని మూడు సెక్టార్లలో స్వల్ప వివాద ప్రాంతాలలో దోభాల్-వాంగ్యీ
- చర్చల్లో పలు ప్రతిపాదనలకు ఇరువర్గాలు అంగీకారం

న్యూఢిల్లీ : వేగంగా మారుతున్న భౌగోళిక రాజకీయాల్లో భాగంగా.. భారత్–చైనాల మధ్య సరిహద్దు నిర్ధరణ ప్రక్రియ త్వరలో ప్రారంభం కానున్నట్లు కథనాలు వెలువడుతున్నాయి. ఇరుదే శాల మధ్య తక్కువ వివాదాలు ఉన్న ప్రదేశాల్లో కచ్చితమైన శాశ్వత సరిహద్దును గుర్తించే ప్రక్రియను త్వరలో ప్రారంభిం చనున్నట్లు తెలుస్తోంది. చైనా ప్రత్యేక ప్రతినిధి వాంగ్యీ, భార త జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోభాల్ ల మధ్య జరిగిన చర్చల్లో ఈ ప్రతిపాదనకు ఇరువర్గాలు అంగీకారం తెలిపినట్లు సమాచారం. అయితే.. ఈ భేటీ ఫలితాలపై ఇరు వర్గాలు గుంభనంగా వ్యవహరిస్తున్నాయి. ఇప్పటికే సరిహద్దుల్లోని మూడు సెక్టార్లలో దోభాల్–వాంగ్యీ కలిసి స్వల్ప వివాదా లు ఉన్న ప్రాంతాలను గుర్తించినట్లు తెలుస్తోంది.

**గుర్తించేది ఇలా..** చర్చల్లో భాగంగా మొదటి మెట్టుగా భార త్– చైనాల మధ్య సరిహద్దుఅంశాలపై సంప్రదింపులు, సమన్వయం కోసం కార్యనిర్వాహక వ్యవస్థను ఏర్పాటుచేయ నున్నారు. దీనికి విదేశాంగశాఖ సంయుక్త కార్యదర్శి అధ్యక్షత వహించ నున్నారు. ఇక రెండో మెట్టుగా.. ఇరువైపుల నుంచి స్వల్ప అభ్యంతరాలు ఉన్న భూభాగాలను గుర్తించనున్నారు. మూడో దశలో భాగంగా ఈ ప్రదేశాలను స్పష్టంగా పునర్విభజిం చనున్నారు. ఇక చివరి దశలో భాగంగా గుర్తులు, అంతర్జాతీయ సరిహద్దులను సూచించే పిల్లర్లను పాతనున్నారు. ఇరుపక్షాలు సైనిక దళాలను వెనక్కి తీసుకొన్న తర్వాత అవసరమైన చర్యల దిశగా వాంగ్యీ–అజిత్ దోభాల్ ఇప్పటికే అడుగులు వేశారు. వివాదాస్పద ప్రదేశాల్లో బఫర్ జోన్ల ఏర్పాటు అంశం ఇంకా పరిష్కారం కావాల్సిఉంది. ఇక ఇరుపక్షాలు సరిహద్దుల్లో శాంతిని కొనసాగించడానికి అంగీకరించాయి. ఏప్రిల్ 2020 ఘర్షణ తర్వాత పరిస్థితుల నుంచి భారత్–చైనా వేగంగా సంబంధాలను సాధారణ స్థితికి తీసుకొస్తున్నాయి. 23 అక్టోబర్ 2024న జిన్పింగ్–మోదీ స్వల్ప భేటీ తర్వాత పరిస్థితులు వేగంగా మారాయి. వీరిద్దరూ మరోసారి ఎస్సీవో సదస్సులో సమావేశం కావడానికి రంగం సిద్ధమవుతోంది. రెండు రోజుల భారత పర్యటనకు వచ్చిన చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ.. మంగళవారం ప్రధానితో భేటీ అయ్యారు. సరిహద్దులో శాంతిని ఉమ్మడిగా కాపాడుకోవడం, వాణిజ్యానికి సరిహద్దుల్ని మళ్లీ తెరవడం, వివిధ రకాల వీసాలకు వెసులుబాటు కల్పించడం, పెట్టుబడుల వెల్లువను ప్రోత్సహించడం, నేరుగా విమాన సర్వీసులను సాధ్యమైనంత త్వరగా పునరుద్ధరించడం, నదీ జలాల పంపకంలో సహకరించుకోవడంపై ఉభయపక్షాలు సుముఖత వ్యక్తంచేశాయి. భారత్పై వాణిజ్య సుంకాలను అమెరికా ఎడాపెడా పెంచేస్తున్న తరుణంలో ఈ కీలక పరిణామం చోటుచేసుకుంది. భారత్–చైనా సంబంధాలు స్థిరంగా పురోగతి సాధిస్తున్నాయని ఈ సమావేశానంతరం మోదీ వ్యాఖ్యానించారు. షాంఘై సహకార సదస్సు (ఎస్సీవో)లో చైనా అధ్యక్షుడు షీ జిన్పింగ్ను కలిసేందుకు తాను ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని చెప్పారు. సరిహద్దులో శాంతి నెలకొనడం కీలకమని వాంగ్ యీతో భేటీలో మోదీ స్పష్టం చేసినట్లు పీఎంవో ఓ ప్రకటనలో తెలిపింది. ఇక ప్రత్యేక ప్రతినిధుల స్థాయి చర్చల్లో భాగంగా వాంగ్ యీ.. జాతీయ భద్రతా సలహాదారు అజీత్ దోభాల్తో అంతకుముందు సమావేశమయ్యారు.

## రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చే కుట్రలు

**అస్థిర పరచేలా కేంద్రం కొత్త పన్నాగాలు**

**తృణమూల్ కాంగ్రెస్ ఎంపీలు ఆరోపణలు**



న్యూఢిల్లీ : ఈడీ, సీబీఐ వంటి దర్యాప్తు సంస్థలను వాడి రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చేం దుకు వీలుగా కేంద్ర ప్రభుత్వం సరికొత్త బిల్లు తీసుకొస్తోందని తృణమూల్ కాంగ్రెస్ ఎంపీలు ఆరోపించారు. ఆ పార్టీ రాజ్యసభ ఎంపీ సాకేత్ గోఖలే మాట్లాడుతూ ప్రధాని మోదీ, హెూం మంత్రి అమిత్షా రాష్ట్రాలను అస్థిర పర్చేందుకు సరికొత్త పన్నాగాలు పన్నుతున్నారన్నారు. ఈమేరకు ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్లో పోస్టు పెట్టారు. "ఓట్ల దొంగతనం బయటపడిన నాటినుంచి మోదీ–షా సరికొత్త ట్రిక్కుల కోసం చూస్తున్నారు. నేడు తీసుకొస్తున్న తాజా బిల్లు రాష్ట్ర ప్రభుత్వాలను నేరుగా కూల్చే అవకాశం సీబీఐ, ఈడీకి అప్పజెబుతుంది. కోర్టు తీర్పు వచ్చాకే ఓ వ్యక్తి నేరగాడిగా నిర్ధరణ అవుతుంది. అప్పటివరకు వారు నిందితులు మాత్రమే. కేవలం ఆరోపణల ఆధారంగానే మీరు ముఖ్యమంత్రులు, మంత్రులను తొలగించలేరు. కేంద్ర ఏజెన్సీలతో మోదీ–షా అరెస్టు చేయించినా వారు నేరస్థులు కాబోరు" అని పేర్కొన్నారు.

అదే పార్టీకి చెందిన లోక్సభ ఎంపీ మహువా మొయిత్రా ఎక్స్లో స్పందిస్తూ ఈ బిల్లు సమాఖ్య, న్యాయవ్యవస్థలను బైపాస్ చేసుకొని వెళుతోందన్నారు. "ప్రతిపక్షాల అనుమానాలు వాస్తవం అవుతున్నాయి. కేవలం 240 మంది ఎంపీలతోనే భాజపా రాజ్యాంగాన్ని మార్చేస్తోంది. కొత్త బిల్లు సమాఖ్య, న్యాయవ్యవస్థలను తప్పించుకొని వెళుతోంది. ఎన్నికైన ప్రతిపక్ష పార్టీల ముఖ్యమంత్రులను ఈడీ, సీబీఐతో కేంద్ర ప్రభుత్వం టార్గెట్ చేసుకోవచ్చు. వారిపై నేరం రుజువు కాకపోయినా.. పదవుల నుంచి తప్పించవచ్చు" అని మంగళవారం అర్ధరాత్రి చేసిన పోస్టులో పేర్కొన్నారు.

పార్టీ రాజ్యసభ నేత డెరెక్ ఒబ్రియాన్ కూడా ఈ బిల్లును వ్యతిరేకిస్తూ సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టారు. పార్లమెంట్ వ్యవస్థను అపహాస్యం చేసేలా మోదీ సర్కారు ప్రయత్నాలు చేస్తోందన్నారు. తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరుసగా 30 రోజులపాటు నిర్బంధంలో ఉంటే ప్రధానమంత్రినైనా, కేంద్ర మంత్రినైనా పదవి నుంచి తొలగించేందుకు వీలు కల్పించే బిల్లును బుధవారం లోక్సభలో ప్రవేశపెట్టనున్నారు. తీవ్ర నేరారోపణకు గురై అరెస్టయినప్పుడు కేంద్ర మంత్రిని, రాష్ట్ర లేదా కేంద్రపాలిత ప్రాంత ముఖ్యమంత్రినిబీ రాష్ట్ర మంత్రిని పదవి నుంచి తొలగించేందుకు కొత్త బిల్లు అనుమతిస్తుందని వెల్లడించాయి. కనీసం అయిదేళ్ల శిక్ష పడే నేరానికి పాల్పడి, అరెస్టయి, నెల రోజులు నిర్బంధంలో ఉంటే 31వ రోజున వారి పదవి పోయేలా నిబంధనను ఈ బిల్లులో చేర్చారు. వారంతట వారు రాజీనామా చేయకపోయినా కొత్త నిబంధన ప్రకారం పదవిని కోల్పోతారు.

# భారత్‌పై అమెరికా తీరు అన్యాయం

- ప్రస్తుతం సవాళ్లతో కూడిన పరిస్థితి ఎదుర్కొంటున్న భారత్
- భవిష్యత్తులోను భారత్-రష్యా మధ్య ఇంధన సహకారం
- అగ్రరాజ్యం అడుగడుగునా అడ్డుకట్టలేసేందుకు ప్రయత్నం
- రష్య దౌత్యవేత్త రోమన్ బబుష్కిన్ ఆగ్రహం

మాస్కో : తమ దేశం నుంచి చమురు కొనుగోలు అంశంలో భారత్ పై అమెరికా వైఖరి అన్యాయంగా ఉందని రష్యా ఆరోపించింది. ఈమేరకు ఆ దేశ దౌత్యవేత్త రోమన్ బబుష్కిన్ పేర్కొన్నారు. భారత్–రష్యా మధ్య ఇంధన సహకారం భవిష్యత్తులోను కొనసాగుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ప్రస్తుతం న్యూదిల్లీ సవాళ్లతో కూడిన పరిస్థితిని ఎదుర్కొంటోందన్నారు. భారత్ తో సంబంధాలపై పూర్తి విశ్వాసం ఉందని పేర్కొన్నారు. అమెరికా ఆర్థికవ్యవస్థలను ఆయుధంలా వాడుతోందని విమర్శించారు. వాస్తవానికి మిత్రులు ఎప్పుడూ ఆంక్షలు విధించరని వాషింగ్టన్ను దెప్పిపొడిచారు. రష్యా భవిష్యత్తులోను భారత్ అలాంటి చర్యలు తీసుకోదన్నారు. భారత్ కు ఎటువంటి ఇబ్బందిలేకుండా చమురు సరఫరా చేసేందుకు మాస్కో ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటుచేసిందన్నారు. ప్రస్తుతం సగటున 5 శాతం డిస్కౌంట్తో భారత్ అవసరాల్లో 40శాతం సరఫరా చేస్తున్నామన్నారు. అమెరికా మార్కెట్లకు ఎగుమతి చేసేందుకు భారత్ ఇబ్బంది పడుతుంటే.. రష్యా మార్కెట్లు స్వాగతం పలుకుతాయని చెప్పారు.

భారత్ ఎదుర్కొంటున్న సవాళ్ల పరిష్కారంలో అండగా ఉండటానికి తమ దేశం కట్టుబడి ఉందని రోమన్ వెల్లడించారు. చిన్న, మాడ్యులర్ అణు రియాక్టర్లపై చర్చలు పురోగతిలో ఉన్నట్లు చెప్పారు. భారత్లో ఉత్పత్తులు చేయడానికి న్యూదిల్లీకి సరైన భాగస్వామి రష్యానే అని పేర్కొన్నారు. గతంలో బ్రహ్మోస్ క్షిపణుల తయారీని గుర్తుచేశారు. శక్తిమంతమైన జెట్ ఇంజిన్ల తయారీపైనా పనిచేస్తున్నట్లు చెప్పారు. భారత్ తమకు చాలా ముఖ్యమైన దేశమని.. అందుకే అధ్యక్షుడు పుతిన్ స్వల్ప వ్యవధిలోనే రెండుసార్లు ప్రధాని మోదీతో మాట్లాడారన్నారు. సమస్యల పరిష్కారంపై బీజింగ్–న్యూదిల్లీ కలిసి పని చేయడాన్ని స్వాగతించారు. చైనా మంత్రి



వాంగ్యీ పర్యటన విజయవంతమైందన్నారు.

ఇక రష్యాను శిక్షించేందుకు ఆంక్షలు విధించినవారే ఇప్పుడు ఆ ఫలితాలను అనుభవిస్తున్నారని రోమన్ చెప్పారు. ప్రస్తుతం ప్రపంచ రాజకీయాల్లో కుదుపులు నెలకొన్న నేపథ్యంలో వాటిని స్థిరీకరించే శక్తిగా బ్రిక్స్ (%దీ=×జూ%) ఉంటుందని రోమన్ వెల్లడించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్పై సుంకాలను రెట్టింపు చేసి 50శాతానికి చేర్చిన నేపథ్యంలో రష్యా నుంచి స్పందన వెలువడటం గమనార్హం. మరికొన్ని రోజుల్లో అవి పూర్తిస్థాయిలో అమల్లోకి రానున్నాయి.

**చమురు కొనుగోళ్ల పునరుద్ధరణ..** రష్యా ఉత్పత్తి చేసే ఉరల్స్ చమురు కొనుగోళ్లను భారత్ రిఫైనరీలు పునరుద్ధరించాయి. ఐవోసీ, బీపీసీఎల్ తాజాగా సెప్టెంబర్, అక్టోబర్ నెలలో డెలివరీలకు ఆర్డర్లు పెట్టాయి. తాజాగా మాస్కో డిస్కౌంట్లను పెంచడంతో ఈ నిర్ణయం తీసుకొన్నట్లు తెలుస్తోంది. న్యూదిల్లీ నుంచి కొనుగోళ్లు పెరగడంతో.. చైనాకు సరఫరాలు తగ్గనున్నాయి. జులైలో డిస్కౌంట్లు తగ్గడంతో.. భారత సంస్థలు కొనుగోళ్లు నిలిపాయి. కానీ ఆ తర్వాత పరిణామాల్లో రాయితీ 3 డాలర్లకు పెరిగింది. తాజాగా ఆర్డర్లు పెట్టినట్లు తెలుస్తోంది

## గాజాపై ఇజ్రాయెల్ మరో దశ సమరం.. రంగంలోకి 50వేల రిజర్విస్టులు!

గాజా: గాజా నగరంపై పూర్తిస్థాయిలో పట్టు సాధించే దిశగా అడుగులు వేస్తున్న ఇజ్రాయెల్ సైన్యం మరో దశ సమరానికి సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన ప్రణాళికకు అత్యున్నత స్థాయి సైనికాధికారులు ఆమోదం తెలిపినట్లు సైనిక వర్గాలు వెల్లడించాయి. ఇందుకోసం రానున్న రోజుల్లో దాదాపు 50వేల మంది రిజర్వు బలగాలను రంగంలోకి దించనున్నట్లు పేర్కొన్నాయి. గాజా నగరంలోని పలు ప్రాంతాల్లో హమాస్ ఇంకా చురుకుగా ఉన్నట్లు ఇజ్రాయెల్ సైన్యం భావిస్తోంది. తమ సైన్యం కార్యకలాపాలు లేని అటువంటి ప్రాంతాలపై దృష్టిపెట్టామని.. త్వరలోనే అక్కడ సైన్యాన్ని మోహరించే ప్రయత్నాలు చేస్తున్నామని ఓ అధికారి వెల్లడించారు. ఇందుకు సంబంధించిన ప్రణాళిక ఆమోదం తుది దశలో ఉందన్నారు. అయితే, ఈ ఆపరేషన్ ఎప్పుడు మొదలవుతుందనే విషయంపై స్పష్టత లేదు. రానున్న నెలల్లో 50వేల మంది రిజర్విస్టులను రంగంలోకి దించనున్నట్లు ఆ అధికారి వెల్లడించారు. దీంతో క్రియాశీల రిజర్విస్టుల సంఖ్య 1.2 లక్షలకు చేరుకుంటుందన్నారు. మరోవైపు గాజాను స్వాధీనం చేసుకోవాలనే ప్రతిపాదనకు సెక్యూరిటీ క్యాబినెట్ ఆమోదం తెలిపినట్లు ఇజ్రాయెల్ ప్రధాని కార్యాలయం ఇటీవల ప్రకటించింది. ఐడీఎఫ్ దళాలు ఆ ప్రాంతాన్ని స్వాధీనం చేసుకోవడానికి సిద్ధమవుతున్నాయని, యుద్ధభూమికి వెలుపల ఉన్న ప్రజలకు మానవతా సాయం అందించనున్నట్లు పేర్కొంది. ఈ చర్య హమాస్ దగ్గర బందీలుగా ఉన్నవారిని వెనక్కి తీసుకొచ్చే ప్రణాళికలలో భాగమని వివరించింది. అయితే, ప్రధాని నెతన్యాహు మాత్రం గాజాను స్వాధీనం చేసుకోవడం తమ ప్రణాళిక కాదన్నారు. హమాస్ను నాశనం చేసి బందీలను వెనక్కి తీసుకున్న తర్వాత, ఆ ప్రాంతాన్ని తాత్కాలిక ప్రభుత్వానికి అప్పగించడమే తమ లక్ష్యమన్నారు.

## రాజీవ్ ప్రతాప్ రూడీతో చేతులు కలిపిన రాహుల్



న్యూఢిల్లీ: కాన్స్టిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియా ఎన్నికల్లో ఇటీవల గెలుపొందిన బీజేపీ ఎంపీ, కేంద్ర మాజీ మంత్రి రాజీవ్ ప్రతాప్ రూడీని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ బుధవారంనాడు అభినందించారు. ఆయనతో కరచాలనం చేరారు.

పార్లమెంటు వద్ద మీడియాతో రాహుల్ మాట్లాడుతుండగా అటువైపు ప్రతాప్ రూడీ వచ్చారు. రాహుల్ వెళ్లి ఆయనను గ్రీట్ చేశారు. అనంతరం 'మా మధ్య (కాంగ్రెస్, బీజేపీ) ఇదొక అన్కామన్ హ్యాండ్షేక్. కంగ్రాట్యులేషన్స్' అని మీడియాతో మాట్లాడుతూ రాహుల్ అన్నారు. రాహుల్ అభినందించడంతో రూడీ సైతం థాంక్స్ చెప్పారు.

## అధికారం ఎవడబ్బ సొత్తు కాదు
# మనది ప్రజాస్వామ్య దేశం

● రాజ్యాధికారంలో వాటా ఇవ్వాల్సిందే ● 42 శాతం బీసీ రిజర్వేషన్లతోనే ఎన్నికలకు వెళ్లాలి
● లేకపోతే యుద్ధమే ● 25న కృష్ణయ్య సత్యాగ్రహ దీక్ష



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలకు ఎట్టి పరిస్థితులలో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తూ ఎన్నికలకు వెళ్లాలని ముఖ్యమంత్రికి రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వంతో ఘర్షణ వైఖరితో కాకుండా సామరస్య పూర్వకంగా చర్చలు జరపాలి. అసలు దీనికి పద్ధతి ఏమిటి రాష్ట్రప్రభుత్వం మొదట తనకున్న పూర్తి అధికారం వినియోగించి చివరగా కేంద్ర ప్రభుత్వం సహకారం తీసుకోవాలి. 42 శాతం రిజర్వేషన్లు సాధించడానికి ప్రభుత్వం పై ఒత్తిడి పెంచడానికి ఈ నెల 25న కృష్ణయ్య హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద సత్యాగ్రహ దీక్ష జరపాలని నిర్ణయించారు.
రాష్ట్ర ప్రభుత్వం తరఫున పూర్తి అధికారాలు వినియోగించుకోవడం లేదు. కేంద్రంపై నెట్టి తప్పించుకునే మార్గాలు చూస్తుంది. కొందరు మేధావులు, రాజకీయ పార్టీలు కేంద్రంతో పార్టీ సిద్ధాంతపరమైన విభేదాలతో వాస్తవాలు మాట్లాడకుండా రాజకీయ ఘర్షణ వైఖరితో కేంద్రాన్ని విమర్శిస్తూ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారు. అసలు రాష్ట్ర ప్రభుత్వం తనకున్న పూర్తి అధికారాలు అస్త్రాలు ఉపయోగించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి ఇష్టం లేక సమస్య పక్కదారి పట్టించడానికి ప్రయత్నం చేస్తుంది.
కేంద్రంపై వ్యతిరేక ప్రచారం చేస్తుందని ప్రజలు భావిస్తున్నారు. కేంద్రంపై నెట్టి తప్పించుకొని ప్రయత్నం చేస్తుంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 243–డి 6 ప్రకారం స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి రాజ్యాంగం అధికారం ఇచ్చింది కావున అసెంబ్లీ చట్టం చేశారు జీవో తీసి వెంటనే ఎన్నికలు జరపవచ్చు ఏమైనా న్యాయమైన సమస్యలు భవిష్యత్ సుప్రీంకోర్టుకు ఎవరైనా వెళ్లిన బీసీలు, కేసులు గెలిచే అవకాశం ఉంది ఎందుకంటే జనాభా లెక్కలు ఉన్నవి అసెంబ్లీ చట్టం చేశారు అలాగే సుప్రీంకోర్టు అగ్ర కులకు 10శాతం రిజర్వేషన్లు పెట్టినప్పుడు కేసులో 50% సీలింగ్ ఎత్తివేసింది. పైగా ఇందిరా సహానీ కేసులో ఎంపరికల్ డాటా ఉంటే 50% సీలింగ్ ను అధిగమించవచ్చునని సుప్రీం కోర్టు అభిప్రాయం కూడా ఉన్నది. ఎంపరికల్ డాటా కూడా ప్రభుత్వం వద్ద ఉంది ఈ డబ్ల్యు ఎస్ కేసు సందర్భంగా 50 శాతం సీలింగ్ ఎత్తి వేసారు. కనుక మనం సుప్రీం కోర్టును ఆశ్రయించడం లో ఎంత మాత్రం తప్పులేదు. ఒకవేళ మాండమస్ పిటిషన్ గెలిస్తే అది మరో చరిత్ర అవుతుంది. ఇప్పుడు అన్ని కోణాల్లో చూస్తే కేసు గెలిచే అవకాశం ఉంది.
చట్ట ప్రకారమైన న్యాయప్రకారము రాజ్యాంగపరమైన అవరోధాలు లేవు కావున సుప్రీంకోర్టులో కేసు గెలుస్తుంది.ఎందుకంటే రిజర్వేషన్లు పెంచడానికి న్యాయపరమైన – చట్టపరమైన రాజ్యాంగపరమైన అవరోధాలు ఏమీ లేవు కేసు బలంగానుంది. రిజర్వేషన్లు పెంచడానికి కులాల వారీగా లెక్కలు తీశారు అసెంబ్లీలో చట్టం చేశారు జీవో తీసుకుండా కోర్టు కొట్టి వేస్తుందని ఊహాగానాలతో పెండింగ్లో పెట్టారు. తీసి ముందుకు వెళ్లాలి.
స్థానిక సంస్థల ఎన్నికలు జరిపే అధికారం ఎవరికి ఉందనేది తెలుస్తుంది. రాజ్యాంగం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. బీసీ రిజర్వేషన్లు కూడా నిర్ణయించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది.42 శాతం రిజర్వేషన్లు ఇప్పుడని కామారెడ్డి డిక్లరేషన్ ఎవరు చేశారు. కాంగ్రెస్ చేసింది. అమలు చేసే బాధ్యత కాంగ్రెస్ ది. బీజేపీ పై నెట్టి తప్పించుకొనే ఆలోచన మానుకోవాలి. అన్ని పార్టీల మద్దతు కూడా తీసుకొని 42 శాతం రిజర్వేషన్ సాధించాలి. ఆర్ కృష్ణయ్య పిలుపునిచ్చారు.

## మేడారం సమ్మక్క సారలమ్మ తల్లుల జాతరకు
# 150 కోట్ల నిధులు విడుదల..

● జనవరి 28 నుండి 31 వరకు మేడారం జాతర
● జాతరకు ముందస్తుగా ప్రభుత్వ నిధులు విడుదల చేయడంలో మంత్రి సీతక్క కృషి ● పంచాయతీరాజ్ శాఖకు అత్యధిక నిధులు



ములుగు, సూర్య ప్రతినిధి ఆగస్టు 20 (మేజర్ న్యూస్) : ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా ప్రసిద్ధిగాంచిన మేడారం సమ్మక్క సారలమ్మ తల్లుల జాతర నిర్వహణకు తెలంగాణ ప్రభుత్వం 150 కోట్ల రూపాయల నిధులను విడుదల చేసింది. ఈ మేరకు బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈనెల 28 నుండి 31 వరకు మేడారం సమ్మక్క సారలమ్మ తల్లుల జాతరను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనుంది.
1998 సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను మొట్టమొదటిసారిగా రాష్ట్ర పండుగగా ప్రభుత్వం గుర్తించింది. ప్రభుత్వం విడుదల చేసిన ఉత్తర్వుల్లో శాఖల వారీగా నిధుల వివరాలను పొందుపరిచింది. వీటిలో పంచాయతీరాజ్ విభాగానికి 51 కోట్ల 30 లక్షలు, రోడ్లు భవనాల శాఖకు 9 కోట్ల 95 లక్షలు, ఇరిగేషన్ శాఖకు 5 కోట్ల 90 లక్షలు, గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ విభాగానికి 8 కోట్ల 57 లక్షలు, శానిటేషన్ గాను 15 కోట్ల 15 లక్షలు, జిల్లా పంచాయతీ అధికారి ములుగు 11 కోట్ల 62 లక్షలు, అగ్నిమాపక శాఖకు 30 లక్షలు, మత్స్య శాఖకు 23 లక్షలు, వెటర్నరీ అనిమల్ హస్బెండరీ శాఖకు 30 లక్షలు, పిఓ ఐటిడిఏ ట్రైబల్ వెల్ఫేర్ శాఖకు రెండు కోట్ల 50 లక్షలు, సమాచార పౌర సంబంధాల శాఖకు 57 కోట్ల 85 లక్షలు, వైద్య ఆరోగ్యశాఖకు కోటి ఏడు లక్షలు, పోలీస్ శాఖకు 14 కోట్ల 50 లక్షలు, అటవీ శాఖకు 50 లక్షలు, ఐసిడిఎస్ శాఖకు 25 లక్షలు, రెవెన్యూ శాఖకు 14 కోట్ల 38 లక్షలు, దేవాదాయ శాఖకు కోటి 75 లక్షలు, ఆబ్కారి శాఖకు 25 లక్షలు, పర్యాటక శాఖకు 90 లక్షలు, విద్యుత్ శాఖకు 5కోట్లు, ఆర్టిసి కి 500 కోట్లు మొత్తం 150 కోట్ల రూపాయలను మంజూరు చేసినట్టు ప్రభుత్వ ఉత్తర్వుల్లో పేర్కొంది. మేడారం జాతర నిర్వహణకు నిధులు ముందుగానే విడుదల చేయడం పట్ల పనులలో నాణ్యత పెంపొందించాలని, అవినీతికి చెక్ పెట్టాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిసింది. ఏది ఏమైనా ప్రభుత్వం ముందస్తు నిధులు విడుదల విడుదల చేయడంలో మంత్రి సీతక్క కృషి ప్రశంసనీయం.

# కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా సింగరేణి వ్యాప్తంగా పోరాటాలు చేస్తాం

## టిబిజికెఎస్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు కొప్పుల ఈశ్వర్

సూర్య కరీంనగర్ ప్రతినిధి : సింగరేణి సంస్థ కు కొత్త బొగ్గు గనులు తీసుకురాకుండా గారడి మాటలతో కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా సింగరేణి వ్యాప్తంగా పోరాటాలు చేస్తామని రాష్ట్ర మాజీ మంత్రి, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షుడు కొప్పుల ఈశ్వర్ వెల్లడించారు. బుధవారం తెలంగాణ భవన్ లో జరిగిన టీబీజీకేఎస్ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కొత్త బొగ్గు గనుల సాధన కోసం, ఆదాయ పన్ను రద్దు కోసం ఢిల్లీలో ఆందోళన నిర్వహిస్తామని, కార్మిక సమస్యల పరిష్కారం కోసం సింగరేణి భవన్ ను ఎదుట నిరసన పోరాటాలకు సిద్ధం కావాలని కార్మికులకు పిలుపునిచ్చారు. సంఘం అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సింగరేణి సంస్థ భవిష్యత్తు కొత్త బొగ్గు గనులను సాధించడం తోనే ముడిపడి ఉన్నదని, ఎలాంటి టెండర్ ప్రక్రియ లేకుండా తెలంగాణలోని బొగ్గు గనులను సింగరేణి సంస్థకే కేటాయించాలని, కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి నాలుగు ఉమ్మడి జిల్లాలలోని బొగ్గు బ్లాకులను సింగరేణికే కేటాయించి, కార్మికుల భవిష్యత్తును, తెలంగాణ ప్రజల ఉపాధి అవకాశాలను కాపాడాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త బొగ్గు గనులు సింగరేణి సంస్థకు కేటాయించే విధంగా చొరవ చూపాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని సమావేశం డిమాండ్ చేసింది. ఇన్కమ్ టాక్స్ ను బొగ్గు గని కార్మికులకు రద్దు చేయాలని సమావేశం ఏకగ్రీవంగా నిర్ణయించారు. సింగరేణి సంస్థ 2024– 25 వ సంవత్సరంలో సాధించిన లాభాలను వెంటనే ప్రకటించాలని, అందులో నుంచి 35 శాతం వాటాను కార్మికులకు చెల్లించాలని, 190/240 మస్టర్లు పూర్తి చేసుకున్న బదిలీ వర్కర్ లను వెంటనే పర్మినెంట్ చేయాలని, వివిధ డిజిగ్నేషన్ లపై యాక్టింగ్ పనులు నిర్వహిస్తున్న కార్మికులకు ప్రమోషన్ ఇవ్వాలని, ఎంతోకాలంగా పెండింగ్ లో ఉన్న వివిధ డిజిగ్నేషన్ లలో ఖాళీలను పూరించాలని, రూ.40 వేల కోట్ల రూపాయల బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని, సింగరేణి సంస్థ పరిరక్షణకు సేవ్ సింగరేణి బచావో కాంగ్రెస్ కు హటావో పేరిట సింగరేణి యాత్ర నిర్వహించాలని సమావేశంలో ఏకగ్రీవంగా నిర్ణయించారు.
టీబీజీకేఎస్ గౌరవాధ్యక్షుడిగా కొప్పుల ఈశ్వర్: తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షుడిగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ను టీబీజీకేఎస్ కేంద్ర జనరల్ కౌన్సిల్ సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకున్నది. సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి, సంఘం గౌరవాధ్యక్షుడుగా కొప్పుల ఈశ్వర్ పేరును




ప్రతిపాదించగా నూనె కొమురయ్య, కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, కావు కృష్ణ బలపరిచారు. ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులు ఏకగ్రీవంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ హర్షధ్వానాల మధ్య ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సమావేశంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ తో పాటు కోల్ బెల్ట్ ఏరియాలోని మాజీ ఎమ్మెల్యేలు, టీబీజీకేఎస్ రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి కావు కృష్ణ, కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి, ఆర్జీ–3, ఏపీఏ ఉపాధ్యక్షులు నాగెల్లి సాంబయ్య, ఉప ప్రధాన కార్యదర్శి పింగిలి సంపత్ రెడ్డి, సెంట్రల్ కమిటీ మెంబర్స్ పాశం శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రావు, కేశవరావు, ఇసంపెల్లి రమేష్, షరీఫుద్దీన్, ప్రదీప్, తేజ, ఊరేడి రమేష్, అన్ని ఏరియాల ఉపాధ్యక్షులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల రవాణా, వినియోగంపై గట్టి నిఘా

● డోపమ్స్ పోర్టల్ ద్వారా డ్రగ్ పెడ్లర్స్, ఇతర అనుమానితుల గుర్తింపు
● జిల్లా స్థాయి మాదక ద్రవ్యాల నిరోధక కమిటీ సమావేశంలో కలెక్టర్, సీపీ వెల్లడి

సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి : మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల రవాణా, విక్రయం, వినియోగంపై గట్టి నిఘా ఉంచామని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య స్పష్టం చేశారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బుధవారం కలెక్టర్ అధ్యక్షతన మత్తు పదార్థాల నిరోధక కమిటీ జిల్లా స్థాయి సమావేశం జరిగింది. పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. మత్తు పదార్థాల నియంత్రణకు చేపట్టిన చర్యలపై చర్చించి, ఇకముందు అవలంభించాల్సిన చర్యలపై అధికారులకు కలెక్టర్, సీపీ దిశానిర్దేశం చేశారు. గడిచిన రెండు మాసాలలో జిల్లాలో ఎక్సైజ్, పోలీస్ శాఖల అధ్వర్యంలో నిర్వహించిన దాడులు, పట్టుబడిన గంజాయి, అల్ప్రాజోలం ఇతర మత్తు పదార్థాలు, నమోదైన కేసుల గురించి అధికారులు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, యువతను, విద్యార్థులను మత్తుకు బానిసలుగా మారుస్తున్న మాదకద్రవ్యాల రవాణా, విక్రయాలపై ఉక్కుపాదం మోపాలని సూచించారు. అవసరమైతే మాదకద్రవ్యాల విక్రేతలు, రవాణ చేసే వారిపై పీ.డీ యాక్టును ప్రయోగించేందుకు కూడా వెనుకాడబోమని హెచ్చరించారు. డ్రగ్స్ వాడకం వల్ల కలిగే దుష్పరిణామాల గురించి ప్రజలను చైతన్యపరచేందుకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. అన్ని పాఠశాలలు, కళాశాలల్లో ప్రహరీ క్లబ్స్, యాంటీ డ్రగ్ కమిటీలు క్రియాశీలక పాత్ర పోషించేలా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఈ కమిటీలను బలోపేతం చేస్తూ పూర్తి స్థాయిలో అవి పని చేసేలా చూడాలన్నారు. కొంతమంది గర్భిణీ మహిళలు సైతం క్లోరోఫాం, డైజోఫాం, అల్ప్రాజోలం వంటి హానికారకమైన పదార్థాలను వినియోగిస్తూ తయారు చేసిన కల్తీ కల్లు సేవిస్తున్నట్లు సమాచారం ఉందని, ఇది వారి ఆరోగ్యాన్ని దెబ్బ తీయడంతో పాటు పుట్టబోయే బిడ్డ ఆరోగ్యం పై కూడా తీవ్ర దుష్ప్రభావం చూపుతుందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని గర్భిణీ స్త్రీలు కల్తీ కల్లు బారిన పడకుండా గ్రామగ్రామాన అంగన్వాడి కార్యకర్తల ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు. కాగా, డ్రగ్ అఫెండర్స్ ప్రొఫైలింగ్ ఎనాలిసిస్ అండ్ మానిటరింగ్ సిస్టమ్ (డోపమ్) పోర్టల్ ద్వారా మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలను రవాణా చేసే వారిని, వాటిని విక్రయిస్తున్న వారిని, వాటిని వినియోగిస్తున్న వారిని పక్కాగా గుర్తిస్తూ గట్టి నిఘా కొనసాగిస్తున్నామని పోలీస్ కమిషనర్ పి.సాయిచైతన్య స్పష్టం చేశారు. ఈ పోర్టల్ సహాయంతో ఇప్పటికే పలువురిని అరెస్టు చేశామని, ఇకపై మరింత కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా గంజాయి, క్లోరల్ హైడ్రేట్, డైజోఫామ్, అల్ప్రాజోలం వంటి మత్తు పదార్థాల రవాణా, విక్రయాలు జరుగుతున్నట్లు గమనిస్తే పోలీసులకు సమాచారం అందించాలని, టోల్ ఫ్రీ నెంబర్ 1908 కు కూడా ఫోన్ చేసి తెలియజేయవచ్చని సీ.పీ సూచించారు. మత్తును కలుగజేసే ఔషధాలు పక్కదారి పట్టకుండా, వాటి వినియోగం పై కూడా పర్యవేక్షణ జరపాలని జిల్లా ఔషధ నియంత్రణ విభాగం అధికారులకు సూచించారు. పాఠశాలలు, కళాశాలలకు 100 మీటర్ల దూరం లోపు సిగరెట్లు, గుట్కాలు వంటి విక్రయాలు జరుగకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు డీసీపీ బస్వారెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ లక్ష్మారెడ్డి, డీఈఓ అశోక్, డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ సుధాకర్, ప్రాంతీయ రవాణా శాఖ కమిషనర్ దుర్గా ప్రమీల, డీటీఓ ఉమా మహేశ్వరరావు, జిల్లా ఔషధ నియంత్రణ అధికారిణి శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# ఉదృతంగా సమ్మక్క బ్యారేజ్

● ఎగువ నుంచి భారీగా వస్తున్న వరద...
● గంట గంటకు పెరుగుతున్న గోదావరి ప్రవాహం...
● గోదావరి తీర ప్రాంతంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు





కన్నాయిగూడెం, ఆగస్టు 20(మేజర్ న్యూస్ సూర్య ) : ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని తుపాకులగూడెం (సమ్మక్క సాగరం ) వద్ద గోదావరి గంట గంటకు క్రమంగా పెరుగుతుంది. మంగళవారం రాత్ర 9గంటల సమయంలో 80.60మీటర్లుగా నమోదు అయిన గోదావరి బుధవారం సాయంత్రం 6గంటల వరకు 84.45 మీటర్లుగా పెరగడంతో జిల్లా అధికార యంత్రాంగం స్థానిక అధికారులను అలెర్ట్ చేశారు. పైన ఉన్న ఎల్లంపల్లి , మేడిగడ్డ బ్యారేజ్ మరియు ఇంద్రావతి నదుల నుంచి 10లక్షల 72వేల 610 క్యూ స్సె క్కుల నీరు వచ్చి చేరుతుంది. బ్యారేజ్ పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 6.94 టీఎంసీ గాను పూర్తి స్థాయిలో వరద ఉండటం తో ఎగువ ప్రాంతాల నుంచి వచ్చిన నీటిని వచ్చినట్లు 59 గేట్లను ఎత్తి కిందకి వదులుతున్నట్లు నీటిపారుదల శాఖ డీఈ శరత్ తెలిపారు.దేవాదుల పంప్ హౌస్ వద్ద గోదావరి నీటిమట్టం 86.70 మీటర్లు ఉన్నట్టు అధికారులు తెలిపారు.మండలంలోని పలు గ్రామాలకు గోదావరి బ్యాక్ వాటర్ వచ్చే అవకాశం ఉండటంతో వునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. గుట్టల గంగారం గ్రామం వద్ద అడవిలో రోడ్డు పైకి గోదావరి బ్యాక్ వాటర్ రావడం రవాణా వ్యవస్థ స్తంభించిది.

# భద్రాచలం వద్ద గోదావరి ఉగ్రరూపం

● మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసిన జిల్లా కలెక్టర్
● 46.20 అడుగులకు చేరుకున్న గోదావరి నీటిమట్టం ● అప్రమత్తమైన అధికార యంత్రాంగం

భద్రాచలం, సూర్య( మేజర్ న్యూస్)– భద్రాచలం వద్ద గోదావరి ఉగ్రరూపం దాల్చింది. ఎగువ ప్రాంతనుండి దిగువకు వరద ఉదృతంగా ప్రవహిస్తున్న క్రమంలో భద్రాచలం గోదావరి వద్ద నీటిమట్టం 43 అడుగులు దాటి ప్రవహిస్తున్న క్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు.సోమవారం నీటిమట్టం అర్ధరాత్రి 12 గంటల వరకు నిలకడగా ప్రవహించి క్రమంగా తగ్గుముఖం పట్టింది.మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు 36 అడుగులకు చేరి 6,18,466 క్యూసెక్కుల వరద ప్రవాహం సాగగా.. సాయంత్రం 4 గంటలకు నుంచి నీటిమట్టం పెరుగుతూ వచ్చింది. 4 గంటల సమయానికి 36.10 అడుగులకు చేరుకోగా, 5 గంటలకు 36.20 అడుగులకు, 6 గంటలకు 36.30 అడుగులు, 7 గంటలకు 36.50, 8 గంటలకు 36.80, రాత్రి 9 గంటలకు 37.20 అడుగులకు చేరి 6,68,376 క్యూసెక్కుల వరద నీరు దిగువకు విడుదల కాగా గోదావరి నీటిమట్టం క్రమంగా పెరుగుతుండడంతో మళ్లీ అధికార యంత్రాంగమును కలెక్టర్ అలర్ట్ చేశారు. ఇదే క్రమంలో గోదావరి ఉదృతంగా పెరుగుతుండడంతో బుధవారం ఉదయం తొమ్మిది గంటలకు 43. 10 అడుగులు చేరుకొని మొదటి ప్రమాద హెచ్చరికను దాటి 9,41,74 క్యూసెక్కు ల నీటిని దిగు వ ప్రాంతానికి విడుదల చేయగా 10 గంటలకు 43. 60 వరద కొనసాగుతోంది. ఈ క్రమంలో తొమ్మిది లక్షల 60 వేల 541 క్యూ చెక్కుల వరద నీటిని దిగువకు అవుట్ ఫ్లో జరిగింది.11 గంటలకు 43.90 అడుగులకు చేరుకుంది.. 9,71,వేయి 134 క్యూసెక్కుల వరద నీటిని దిగువకు విడుదల చేశారు.12 గంటలకు 44. 30 అడుగులు ప్రవహిస్తుండగా 9 లక్షల 88 వేల 792 క్యూ చెక్కుల వరద నీరు విడుదల కాగా ఒంటిగంటకు 44.50 అడుగులు చేరుకుంది. 9,96,796కి చెక్కులనీరు కాగా 2 గంటలకు 45.10 అడుగులు చేరుకుంది. 10 లక్షల 18 వేల ఎనిమిది వందల ఆరు క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. 3 గంటలకు 45.40 అడుగులకు గాను 4 గంటలకు45.90 అడుగులు కొనసాగగా సాయంత్రం 5 గంటల వరకు 46.20 అడుగులు చేరుకుంది.. ఎగువ ప్రాంతము నుండి పది లక్షల 59 వేల తొమ్మిది వందల యాభై క్యూ చెక్కు ల నీటిని దిగువకు విడుదల చేశారు. ఈ నేపథ్యంలో జాలారులు చేపల వేటకు, పశువుల కాపరులు, ప్రయాణికులకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు. వరద ప్రభావం ఉదృతంగా ప్రవహించి నేటి వరకు 50 అడుగుల వరకు చేరుకునే అవకాశం ఉందని, అధికారులు అంచనాకు వచ్చారు.దీంతో అధికార యంత్రాంగం అప్రమత్తం అయ్యింది. జిల్లా కలెక్టర్ కలెక్టర్ మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేయగానే సంబంధిత అధికారులు గోదావరి పరివాహక, ప్రభావిత ప్రాంతాల్లో



తమకు కేటాయించిన పరిధిల్లో విధులు క్షేత్రస్థాయిలో నిర్వహణలో నిమగ్నమయ్యారు. పలుచోట్ల ఇప్పటికే ఐటీడీఏ, సబ్ కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేశారు. గోదారి వరద ముంపుకు గురికానున్న లో తట్టు ప్రాంతాల గ్రామాల జాబితాను సిద్ధం చేశారు. అధికారులు ప్రజలకు అవగాహన కల్పించి అప్రమత్తంగా ఉండాలని, వెంటనే పునరావాస కేంద్రాలకు తరలి రావాలని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ క్రమంలో సబ్ కలెక్టర్ కార్యాలయంలో గజ ఈతగాళ్ళకు, రిస్క్యూ టీంలకు ప్రజలను ఎలా కాపాడాలనే అంశంపై మాక్రోల్ ద్వారా ఇప్పటికే అవగాహన సదస్సు నిర్వహించారు.గోదావరి నది వద్ద భక్తులు లోతుకు వెళ్ళకుండా ఇప్పటికే హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి పోలీసులు, గజ ఈతగాళ్ళు ఎప్పటికప్పుడు గస్తీ కాస్తున్నారు. గోదావరి వైపు ఎవరిని వెళ్లకుండ జాగ్రత్తలు తీసుకుంటున్నారు.గోదావరి వద్ద పరిస్థితులపై జిల్లా కలెక్టర్ జితేష్ వి, పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అధికారులకు పలు సూచనలు చేస్తున్నారు.

# కేంద్రం ప్రోత్సాహకం అందించాలి

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కేటీపీఎస్ ఆధునికీకరణ

● రెండో యూనిట్ విస్తరణకు.. పాత థర్మల్ స్టేషన్లకు ఆర్థిక సహకారమివ్వాలి ● లోక్ సభలో 377 నిబంధన కింద కోరిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి



భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో,సూర్య (మేజర్ న్యూస్)– భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలోని కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ ( కేటీపీఎస్ ) ఆధునికీకరణ, పాత ప్లాంట్ల పునరుద్ధరణకు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ చొరవ చూపాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో కోరారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో భాగంగా బుధవారం.. 377 నిబంధన కింద ఈ అంశాన్ని ప్రస్తావించారు. –దక్షిణ భారతదేశంలోనే ప్రఖ్యాతమైంది.తెలంగాణ రాష్ట్రంలో 820 మెగావాట్ల విద్యుత్తును అందిస్తున్న.. ఈ కేటీపీఎస్ ప్లాంట్ దక్షిణ భారతదేశంలోనే ప్రఖ్యాతమైందని ఎంపీ రఘురాం రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా.. రెండు 800 మెగావాట్ల యూనిట్లుగా ఆధునికీకరణ చేపట్టాలని అన్నారు. 500 ఎకరాల్లో విస్తరించి ఉన్న కేటీపీఎస్ కు పుష్కలమైన బొగ్గు నిల్వలు, నీటి సరఫరాకు కిన్నెరసాని రిజర్వాయర్, రైల్వే లైన్ల అనుసంధానం, సబ్ స్టేషన్లు, విద్యుత్ సరఫరా లైన్లు ఉన్నట్లు వివరించారు. పాత థర్మల్ స్టేషన్లకు ఆర్అండ్ఎం వంటి కేంద్ర ప్రాయోజిత పథకాల కింద.. రాష్ట్ర ప్రభుత్వ సమన్వయంతో సాంకేతిక సహకారం, ఆర్థిక తోడ్పాటు అందించాల్సిందిగా కోరారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన సేవలు

● జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ● రైతులకు సరిపడా యూరియా సరఫరా ● మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్



సూర్య – సుల్తానాబాద్ 04 : సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మండలంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయాలను బుధవారం కలెక్టర్ శ్రీ హర్ష తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచే దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలని, ఆసుపత్రి ఆవరణ చుట్టు విద్యుత్ దీపాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ను కలెక్టర్ ఆదేశించారు. 12 లక్షల 50 వేల రూపాయల నిధులతో నూతనంగా కొనుగోలు చేసిన అల్ట్రా సౌండ్ స్కానింగ్, ఎన్.ఎస్.టి యంత్రాలను కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం పట్టణంలోని ప్రాథమిక సహకార సంఘం గోడౌన్ ను, ఎరువుల షాప్ తనిఖీ చేశారు. ఎరువుల విక్రయం వివరాల రిజిస్టర్ పక్కగా మెయింటైన్ చేయాలని కలెక్టర్ తెలిపారు. రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉందని ఎక్కడ కొరత లేదని, పంట విస్తీర్ణం ఆధారంగా యూరియా రైతులకు అమ్మాలని, ప్రస్తుత అవసరాలకే కొనుగోలు చేయాలని అనవసరంగా యూరియా నిల్వ చేయవద్దని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సుల్తానాబాద్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమా దేవి, మున్సిపల్ కమిషనర్ రమేష్, మండల వ్యవసాయ అధికారి నాగార్జున, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మానేరు జలాలకు పూజలు నిర్వహించిన జిల్లా కలెక్టర్

● కుడి కాలువకు నీటి విడుదల ● ఎగువ మానేరు ప్రాజెక్ట్‌లో రెండు టీఎంసీల నీరు ● హాజరైన ఎస్పీ మహేష్ బిగితే



సూర్య గంభీరావుపేట : గంభీరావుపేట మండలంలోని నర్మాల వద్ద ఉన్న ఎగువ మానేరు ప్రాజెక్ట్ పూర్తిగా నిండడంతో బుధవారం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే తో కలిసి మానేరు జలాలకు పుష్పాలు సమర్పించి పూజలు నిర్వహించారు. ప్రాజెక్ట్ పూర్తి నీటి మట్టం 2 టీ.ఎం.సీ.లు కాగా, పూర్తిగా నిండింది. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ ను కలెక్టర్, ఎస్పీ, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కొమిరిశెట్టి విజయ తో కలిసి పరిశీలించారు. ప్రాజెక్ట్ కుడి కాలువ ద్వారా 50 క్యూసెక్కుల నీటిని కిందికి వదిలారు. అప్పర్ మానేరు ప్రాజెక్ట్ ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో తదితర వివరాలను నీటి పారుదల శాఖ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్ట్ లోకి ఎగువ నుంచి 9500 క్యూసెక్కుల నీరు వస్తుందని, అదే స్థాయిలో కిందికి వదులుతున్నామని అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. నీటిపారుదల, రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. నీటి మట్టాన్నీ ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ, ప్రజలను అప్రమత్తం చేస్తూ నీటిని వదలాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నీటి పారుదల శాఖ అధికారి కిశోర్, డీఈ నర్సింగం, డి.వి.హెచ్.ఓ. రవీందర్ రెడ్డి, తహసిల్దార్ మారుతి రెడ్డి, ఎంపీడీఓ రాజేందర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు హమీద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు పోటెత్తిన వరద ప్రవాహం



